Reg. No. 1118. 315865 విడిపత్రిక అణ్ణన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 8-12-1943 No. 209

టర్కీ తటస్థవైఖరి సడలినట్టేనా?

టెహరాన్ సంభాషణలు: టర్కీ భవిష్యత్తు



అంకారా, డిసెంబరు 7:— టర్కీ తాటస్థ్యం క్రమంగా క్షీణిస్తున్నదని అనుకోమంటారా? అని పత్రికా ప్రతినిధు లడిగిన ప్రశ్నకు 'మీచిత్తం వచ్చినట్లు ఊహించి వ్రాసుకోండి' అని నేడు ఒక టర్కీ ప్రభుత్వాధికారి ప్రకటించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు: "బాల్కన్ రంగంలో టర్కీ తప్పనిసరిగా జాగ్రత్తవహించవలసివున్నది. నిజానికి మేమూ బాల్కన్ రంగంలో వారమే గదా!" అట్లాంటిక్ ప్రకాశాన్ను అనుసరించే టర్కీ ఎల్లప్పుడున ప్రవర్తనను దిద్దుకుంటున్నదని ఆయన స్పష్టీకరించాడు.

వి.లిటరీవర్గలు-టర్కీ

టర్కీ సహాయం వుండివుంటే, డొడెకనీస్‌లో ఇటీవల మిత్రబలములు ఓటమిపొందకుండా వుండెడివని రాయిటర్ విలేఖరి వ్యాఖ్య. టర్కీ భూభాగంలోని విమానాశ్రయాలనుండి లీరోస్, కోస్, సామోస్‌దీవులకు మిత్రరాజ్య విమానరక్షణ కావలసినంత లభ్యమైవుండేది.

ఆయుధములు సౌకర్యములు టర్కీకి భింపజేసే విషయంకూడా టర్కీ అధ్యక్షునితో చర్చిల్ రూజ్‌వెల్టులు చర్చించారు.

ఇరాన్ విషయమై రాజ్యత్రయ ప్రకటనకయినో టెహరాన్ సమావేశాలు అరబ్బీ ప్రపంచంలో ఆశలు మొలకెత్తించినవని తెలుస్తున్నది. మిత్రమండలి తమకు ఇతోధికంగా సహాయపడగలదని అరబ్బులు ఆశిస్తున్నారట.

బ్రిటన్, అమెరికా, రష్యాల ఆధ్వర్యంపై టర్కీ సభలో పాల్గొన్నది. ఈ నాలుగు రాజ్యాలమధ్య వుంటూ వుండిన మిత్రభావం ఈ సమావేశం మూలంగా ధృఢపడింది. అభిప్రాయములలోను, కార్యక్రమం అనుసరించడంలోను నాలుగు రాజ్యములు ఏకీభవించినవి.

ఆయారాజ్యముల ప్రత్యేకసమస్యలు, అన్నిరాజ్యములను ఎదుర్కొనగల సంయుక్త సమస్యలు విపులంగా సభలో చర్చించబడినవని అధికారికత్యా తెలియజేయడమైనది. ప్రపంచ రాజకీయవ్యవహారములను పరిశీలించి నాలుగు రాజ్యముల ప్రతినిధులు పునర్విచారణ చేశారు.

ఆర్కటిక్‌నుండి మధ్యధరా రంగంవరకు తూర్పున ఒకేఒక మిత్రబలశ్రేణిని పటిలంగా ఏర్పరచడం విషయమై చర్చించారని కూడామధ్యప్రాచ్యంలో అనుకుంటున్నారు.

లెబనాన్ సిరియా సమస్యలుకూడా చర్చకువచ్చినవట. ఉత్తరాఫ్రికాలోని బ్రిటిషుమంత్రి రెండుపర్యాయాలు అల్జీర్సునుండి కెయిరో విమానయానం చేయవలసి వచ్చింది.

ఇనేనూ - చర్చిల్ రూజ్‌వెల్ట్ చర్చలు

కెయిరో, డిసెంబరు 7:— టర్కీ అధ్యక్షుడు ఇనేనూ చర్చిల్ ప్రధాని, ప్రెసిడెంట్ రూజ్‌వెల్టులతో కెయిరో నగరంలో డిసెంబరు 4,5,6 తారీకులలో సంప్రదించాడని అధికారికత్యా ప్రకటన వెల్వడినది. ఈడెన్ మంత్రి, మెనెమెం సియోగ్లు, హాప్కిన్స్ సంభాషణల సమయంలో హాజరై వుండిరి.

ఈ సమావేశంపై ఈవారం జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో జర్మను విదేశాంగ కార్యాలయ ప్రచారకశాఖాధికారి వ్యాఖ్య ఏమీచేయలేదు. సమావేశం జరిగిందని మాత్రం ప్రస్తావించాడు. టర్కీ తాటస్థ్య వైఖరిని సమర్థిస్తూ టర్కీపత్రికలలో వ్రాసినవ్రాతలను కొన్నింటిని ప్రసంగవశంగా ఉపహరించాడు.

సిడ్నీపత్రిక వ్యాఖ్య

సిడ్నీ (ఆస్ట్రేలియా) పత్రిక 'సన్'లో ఇలా వ్యాఖ్యానించారు: టర్కీ భౌగోళిక పరిస్థితి గమనింపదగినున్నది. బాల్కన్ రంగానికి టర్కీ అతిసమీపంలో వున్నది. ఈవరకే బ్రిటనుతో సంరక్షణ సందర్భమైన ఒడంబడికల టర్కీ చేసుకునివున్నది. అవసరమైతే టర్కీ దండు వెడలడానికి కూడా ఏర్పాటులు ఒడంబడికల ద్వారా జరిగివున్నవి. అందుచేత ఇప్పుడు టర్కీ తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చవలెనని మిత్రమండలి కోరవచ్చును."

(2) పేజీ చూడుడు

మద్యనిషేధంరద్దు జరగరాదు: మద్రాసుకార్పొరేషన్ తీర్మానం

యునైటెడ్ పార్టీ, ఐరోపీయను సభ్యుల ప్రాతికూల్యం

మదరాసు, డిశంబరు 8:— మదరాసు కార్పొరేషనుసంఘం ప్రత్యేక సభయందు నిన్న సాయంకాలం అత్యధిక సంఖ్య వోట్లతో మద్యనిషేధం తొలగింపరాదని తీర్మానించెను.

డిప్టిమేయరు పి. ఎస్. ఖాన్యం చెట్టిగారు యీ దిసుక తీర్మానమును ప్రతిపాదించిరి.

"ప్రజాభిమతిని బడసిన ప్రభుత్వం అనులంజరిపిన మద్యనిషేధమును నాల్గుజిల్లాలలో మదరాసు ప్రభుత్వమువారు తొలగించినందులకు యీ సంఘంవారు కడు విచారించుచు, ప్రభుత్వంవారు ప్రజాభిప్రాయమును మన్నించి యిటీవల గావించిన ఉత్తరవును రద్దు చేయాలని కోరుచున్నారు."

టి.జి. లక్ష్మణస్వామి మొదల్యారు తీర్మానమును బలపరచిన పిమ్మట ఎం. దామోదరం శాయుడుగారు, ఆక్షేపణతెల్పుచు యీ నగర పరిపాలనకు సంబంధించిన విషయంకాదు గనుకను మదరాసు వోటరులకు సంబంధించినదికాదు కనుకను యీ తీర్మానం యిచట చర్చింపరాదని తెలిపిరి.

మేయరు తీర్మానం ప్రతిపాదించుటకు ఒప్పుకొన్నందున సక్రమమేనని టి. చంగల్వరాయను గారనిరి.

డిప్రజుగారు ఆక్షేపణను బలపరచిరి. ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు, యిది సాంఘిక విషయమనియు, రాయలసీమ మేజారు శ్రీమములనుగూర్చి చర్చించిన కార్పొరేషను యీవిషయం చర్చింపవచ్చునని యు తెలిపిరి. మరికొందరు ఆక్షేపణ పరిశీలనదని వాదించిన పిమ్మట మేయరు తీర్మానం నగరవ్యవహారములకు సంబంధించక పోయినను, నగరజీవితానికి సంబంధించిన సాంఘికవిషయం చర్చించునట్టిదిగనుక, రాజకీయధోరణి లేకుండ చర్చించుటకు అనుమతించుచున్నామనిరి.

తరువాత తీర్మానమును బలపరచుచు ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు, ఎ. ఆర్. వి. ఆచారిగార్లు ఉపన్యసించిరి. మద్రాసులో గూడ మద్యనిషేధం అమలుజరుపకుండుట రాజగోపాలాచారిగారి పొరబాటని శేల్వపతి చెట్టిగారనిరి. మద్యనిషేధం తొలగించుట కార్మికులకు ప్రాణసంకట మగునని రి. వి. చక్రయ్యచెట్టిగారు, మద్యనిషేధం ఏ పార్టీ ప్రభుత్వం అమలు జరిపినా తాను బలపరుస్తానియు, ప్రజలంతా త్రాగుడికి విరుద్ధమనియు, ప్రభుత్వంవారు అవసరమయితే ఓట్లు గైకొనవచ్చునని యు తెలిపిరి.

ఆర్. డబ్ల్యు. తియబాల్డుగారు, ప్రజలను మద్యంత్రాగరాదని అనేకశాసనములు చేయుటకన్న దానికి బదులు హానికరంకాని యింకొకటి యేదయినా ఒపంగవలెననియ, ఇంగ్లాండులో మద్యనిషేధ చట్టం లేకుండానే త్రాగుడుతగ్గిపోయిందనియు, సేలం మున్నగు జిల్లాలలో చట్టం విఫలమయిందనియు తెలిపిరి.

డా॥ యు: కృష్ణరావుగారు, కల్లులో ఆహారపు విలువయుందని సర్జను జనరలు చేత చెప్పించిన బాగుండుననియు, చట్టం అమలుజరుపలేకపోతిమని ప్రభుత్వంవారు ప్రకటించుకొనుటపోలీసువారికి కీర్తివంతం కాదనియు, రాజగోపాలాచారి, యింకొకరిని మంత్రిపదవులు స్వీకరింప నివ్వలేదుగనుక మద్యనిషేధం తొలగిపోయిందని కొందరు చిత్రంగా అంటున్నారనియు, ప్రభుత్వంవారికి యిష్టంలేకనే యీ రాష్ట్రంలో వేరొక మంత్రివర్గం నియమించలేదనియు, లేకుంటే యితర రాష్ట్రాలలోవలె యిక్కడ చేయలేక పోదురనియు నుడివిరి.

"రాజకీయం కాకపోదు"

హనీఫా ఖానుగారు, యీ సమస్యయందు రాజకీయం లేకపోలేదనియు, కాంగ్రెసు పార్టీవారే దీనిని ప్రారంభించిరనియు కేవలం సాంఘిక సమస్య అయినచో రాజగోపాలాచారిగారు మద్యనిషేధం ప్రారంభించినపుడు గాని, చట్టం రద్దుచేయుటను నిరసించు ప్రచారోద్యమమునకు గాని యితర పార్టీలతో ముందుగ నేల సంప్రదింపలేదని ప్రశ్నించిరి. ముస్లిం లీగు పార్టీకి మద్యనిషేధం మతవిధియనిరి. మద్యనిషేధం రాష్ట్రమంతట ఒక్కసారి ప్రారంభించిన జయప్రదంగా సాగియుండెడిది. కాంగ్రెసు మంత్రివర్గం ప్రజాభీష్టమా? బడసిన మంత్రివర్గంకాదు మద్యనిషేధం మంచికార్యం సంఘశ్రేయమున కవసరమైనదయితే దానికొరకు వస్తువిక్రయం పన్నుయెందుకు వేయాలి? అన్ని తెగల ప్రాతినిధ్యం గల

(4-వ పేజీ చూడుడు)

నెలజీతాలవారికి బోనసులు కమిషనులు

ప్రభుత్వంవారి సూచనలు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 7:— నెలజీతములవారి కొసంగు బోనస్సులకు, కమిషనులకును పరిమితి యేర్పరుచు సూచనలను ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వముల అభిప్రాయమునకై పంపిరని తెలియుచున్నది. హెచ్చు లాభాలతన్ను ననుసరించి ఈ సూచనలు గావింపబడినవి. ఈ సూచనల ననుసరించి బోనసుల లాభాలలో 100-కి కమిషనులు ఒకవంతుకంటె హెచ్చుగా నుండరాదు. సాధారణ సమయములలో నిచ్చు బోనసులన్న రెండింతలకంటె యెక్కువగా నుండరాదు. కాయకష్టము చేయువారికి జీతములో వాల్దవంతుకంటె యెక్కువలోనను లివ్వరాదు. జీతములు పుచ్చుకొనువారు మూడు రకములుగా విభజింపబడుచున్నారు. (1) 25 రూపాయలు అంతకంటె తక్కువ జీతములవారు (2) 25 రూపాయలనుండి 60 రూపాయలవరకు పుచ్చుకొనువారు (3) 60 రూపాయలకంటె యెక్కువ పుచ్చుకొనువారు. 1939 సం॥ కంటె యిప్పుడు ఖర్చు తెంత పెరిగెనో ఆదామాసాను మాత్రమే 25 రూపాయలు అంతకంటె తక్కువ పుచ్చుకొనువారికి కరువు అలవెన్సుల నివ్వ వీలగును. 800 రూపాయలకంటె యెక్కువ పుచ్చుకొనువారికి అలవెన్సుల నివ్వరాదు. అలవెన్సులను లెక్కగట్టుటలో యజమాని బజారు రేట్లకంటె చవకగా సరఫరాచేసిన వస్తువుల విలువను గూడ పరిగణింపవలెను.

బెంగుళూరు మ్యూనిసిపలు కౌన్సిలు ఎన్నికలలో 28 స్థానములకుగాను మైసూరు స్టేటు కాంగ్రెసుపక్షము 15 స్థానములను జయించింది. విజయులైన అభ్యర్థులలో కన్నడ భాషాపత్రికల అధిపతులైన శ్రీ పి. ఆర్. రామయ్య, (స్వతంత్ర) బి. యస్. గుప్త (కాంగ్రెసు) గార్లున్నారు.

ఉ. విశాఖవ్యవసాయాభివృద్ధి ప్రభుత్వం చేయవలసిన పని

వ్యవసాయ శాఖాధికారి సూచనలు

శ్రీకాకుళం, డిసెంబరు 6:— విశాఖపట్నం జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ సీతారామపాత్రుడుగారు తుపానువల్ల నష్టపడినటువంటి బొబ్బిలి, పార్వతీపురం, పాలకొండ, పాలూరు, చీపురుపల్లి, సర్వన్నపేట శ్రీకాకుళం తాలూకాలలో పర్యటనముచేసి ఆయాప్రాంతములలో కలిగిన వ్యవసాయనష్టములను గురించియు వ్యవసాయాభివృద్ధికి చేయవలసిన కార్యక్రమము గురించియు ప్రభుత్వమునకు ఒక నివేదికను పంపినారని తెలియుచున్నది.

కూరకాయపంటలకు నష్టం

మా ప్రతినిధి శ్రీకాకుళంలో నిన్నటి దినము వారిని కలుసుకొనగా యీ తుపానువల్ల చెఱకు, ధాన్యం, తదితరమైన పంటలు నష్టమగుటయేగాక కాయగూరల పంటలు పూర్తిగా నశించిపోయినదని తెలియజేసిరి. వెంటనే ఆయా తాలూకాలలో కూరకాయలు, అందు ముఖ్యంగా ఆకుకూరలను పండించుటకు తగినశ్రద్ధ తీసుకొనకపోయినచో దానివలన ఆహారపదార్థములలో కావలసిన ప్రధాన విటమిన్ తగ్గిపోవుననియు దానిఫలితముగా ఆరోగ్యము క్షీణించుటకు అవకాశం యేర్పడుననియు చెప్పిరి. కనుక కూరకాయలు సర్వత్రముగా పండించుటకు తక్కిన జిల్లాలనుండి, యీవేసవిలో విత్తనములను తెప్పించి యీతాలూకాలలో విరివిగా ప్రజలకు యిచ్చుటకు తగిన యేర్పాట్లు చేయబడినవని సూచించిరి.

ఎబువు, విత్తనాలు సప్లయి

తుపానువలన నష్టపోయిన తాలూకాలలో ఎరువును బీదరైతులకు వుచితంగా యిచ్చుటకు ఉత్తరువు చేసినట్లు తెలియుచున్నది. తుపానువల్ల రైతులు నిలవచేసుకొనిన విత్తనములన్నియు తడిసి పాడైపోయినందులవల్ల వారికి విత్తనములు సరఫరాచేయించుటకు, తూర్పుగోదావరి జిల్లా పడమటి గోదావరిజిల్లాలనుండి మంచి విత్తనములను తెప్పించుటకు ఏర్పాట్లు చేయబడినట్లు కూడా వీరు తెల్పిరి.

రైతులకు బుణాలు

వీరు ప్రభుత్వమునకు పంపిన ప్రణాళికలో యీక్రింది సూచనలు గావించినట్లు తెలియుచున్నది. వెంటనే ఒక జిల్లా వ్యవసాయాధికారిని, వారికి తగిన సిబ్బందితో ఉత్తరవిశాఖజిల్లాకు నియమింపవలెను. ఆ యుద్యోగి యీప్రాంతములలో పరిశోధనలజేసి వ్యవసాయాభివృద్ధికి రైతులకుతగిన సలహాలు యిచ్చుటకు శ్రద్ధ తీసుకొనవలయును. బీదరైతులకు విత్తనములు, ఎరువు ఉచితంగా యిచ్చుచూ తక్కిన వారికి వీటిని తక్కువ ధరలకు అమ్మి వ్యవసాయాభివృద్ధిని చేయవలసియున్నది. ఈ వుద్యోగికి ప్రభుత్వంవారు ఉచితముగా తక్కావీ రుణములను యిప్పించి ఆడబ్బుతో విత్తనములు ఎరువు పంటకు ఏర్పాటుచేయవలసి యున్నది. అందుకుగాను ప్రభుత్వం రు 5,00,000 (5 లక్షలు) యివ్వవలెనని యీప్రణాళికలో సూచింపబడినది. అంతేగాకుండా నూతులు త్రవ్వించుటకు, చెరువులు తదితరమైన జలధారములకు మరమ్మతులు చేయించుటకును, దానిమూలముగా,వ్యవసాయాభివృద్ధి చేయుటకు రు 10,00,000 లను ప్రభుత్వంవారు యివ్వవలెనని సూచింపబడినది.

ఈ నియమింపబడు వ్యవసాయాధికారికి విత్తనములు ఎరువుకొనుటకుగాను ఒక్కొక్క రైతుకు రు 50 లు తక్కావీ రుణముక్రింద యిచ్చుటకును,నూతులు త్రవ్వించుటకుగాను రు 500 లు రుణము ఒక్కొక్క రైతుకు యిచ్చుటకును అధికారము యివ్వవలెను.

వెంటనే ఎరువు విత్తనములను, యీ ప్రాంతములకు పంపుతూ ధనసహాయమును, తప్పనిసరిగా చేయవలెనని యీ ప్రణాళికలో సూచింపబడినది.

భూస్థాపితమగు శివలింగం

నిడదవోలులో దున్నుచుండగ దొరికినది

రాజమహేంద్రవరం, డిసెంబరు 6:— నిడదవోలుగ్రామములో కోటదొడ్డిలో గుడిసుంట్ల మహాలక్ష్మిగారి కుమార్తె దున్నుచుండగా నాగేటికి ఒక పెద్ద శివలింగము తగిలెను. ఈ సంగతి తెలిసి చుట్టుపట్లనుండి జనము వందలకొలది వచ్చి శానకలుయిచ్చి వెళ్లుచున్నారు.

భారత స్వాతంత్ర్యం: బ్రిటిషు చిత్తశుద్ధి

చర్చిలుకు ఫెన్నరుబ్రాక్వే ప్రభృతుల సూచన

లండను, డిశంబరు 7:— 'బ్రిటిష్ ప్రభుత్వమువారు సదుద్దేశ్యములు కలిగియున్నారా లేదా యనే విషయము భారతదేశము విషయమై అవలంబించు వైఖరిపై నాధారపడియుండును.' అని టెహరాను నిర్ణయము విషయమై ఒక ప్రకటన గావించుచు లండనునందలి భారతస్వాతంత్ర్య ప్రచారక సంఘమువారు చెప్పుచున్నారు. ఇంకను ప్రకటనలో యిట్లు కలదు:— "ప్రజాప్రతినిధి ప్రభుత్వమును విస్తరింపజేయ చర్చిలుగారు రిచ్చగించుచున్నారో, వెంటనే ఆయన ఈ పనిని భారతదేశములోనే ప్రారంభింపవచ్చును. వారసాలలో మ్రగ్గుచున్న అనేకవేల కాంగ్రెసు ఖైదీలను విడుదల చేయవచ్చును. కాంగ్రెసుపై నిషేధము తొలగింపవచ్చును. భారతదేశముయొక్క స్వాతంత్ర్యపాక్కును ఆయన అంగీకరింపవచ్చును. భారతప్రజలకు బాధ్యతవహించు జాతీయప్రభుత్వమును అంగీకరింపవచ్చును. టెహరానులో గావింపబడిన ప్రకటనలో అమెరికా, సోవియటురష్యా ప్రభుత్వములుగూడ సంతకములు చేసినవి. వెంటనే దానిని భారతదేశమునకు వర్తింపజేయవలెనని అని పట్టుబట్టునని ఆశించుచున్నాము.

ఈ ప్రకటనలో పార్లమెంటునందు ఇండిపెండెంటులేబర్ పార్టీప్రతినిధియగ ఫెన్నార్ బ్రాక్‌వేగారును, నవలారచయితయను ఎథెల్‌మానిన సతియు, రెనాల్డురేనాల్డ్సు, ఆర్థర్ బాలర్డుగారలను సంతకము చేసియున్నారు.

కౌంటుకియానోను చంపివేయలేదు

లండను, డిశంబరు 7:— కౌంటుకియానోను చంపివేశారను వార్త నిజంకాదని జర్మను వార్తాసంఘం యీవారాత్రి చెలిపెను. కియానోపై కేసువిచారణయే యింకా యిప్పటికి ప్రారంభంకాలేదని ప్రసారకుడు చెప్పెను.

వెంటనే నాయకులను విడుదల చేయవలెను

అయోధ్యా లిబరల్ అసోసియేషను తీర్మానము

లక్నో, డిశంబరు 7:— గాంధి మున్నగు కాంగ్రెసు నాయకుల నిర్బంధము భారతీయులకు తీవ్రమగు అసంతృప్తి కలిగించియుండుటచేతను, రాజకీయ, సాంఘిక సమస్యాపరిష్కారమునకు అవకాశము లేకుండ చేయుటచేతను, వెంటనే వీరందరిని విడుదలచేయవలెనని కోరుచు అయోధ్య లిబరల్ అసోసియేషను కార్యవర్గమువారు తీర్మానము గావించిరి.

క్షామమువల్ల బెంగాలులో ప్రజలు విపరీతముగా మరణించుచున్నందుకు సభవారు సంతాపము వెలిబుచ్చి, ఈ క్షామమునకు కారణములు, బాధ్యత నిర్ణయించుటకును, ఇట్టి విపత్తు మరల సంప్రాప్తము కాకుండ మార్గములు సూచించుటకును, ఒక కమిషను నేర్పరుపవలెనని కోరిరి.

మైసూరు డిటెన్యూలు

బెంగ్లూరు, డిశంబరు 7:— దేశరక్షణ నిబంధనలక్రింద నిర్బంధంలో నున్న రాజకీయ నిర్బంధితులందరిని శీఘ్రకాలంలో విడుదలచేయుటకు మైసూరు ప్రభుత్వం నిశ్చయించినదని అధికారికత్యా తెలుస్తున్నది. ఇటీవల 250 మందికి పైగా డిటెన్యూలు విడుదలచేయబడిరి. మైసూరు కాంగ్రెసు వర్కింగుకమిటీ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులతోసహా యింకా 50 మంది మాత్రమే విడుదలకావలసియున్నది. మొదట సంస్థానంలో అన్ని జెయిళ్లందు 2000 పైగా రాజకీయ ఖైదీలు యుండిరి.

విమానదాడులు: ఆత్మరక్షణ ప్రజ లనుసరించదగు పద్ధతి

బల్గేరియా - టర్కీ సరిహద్దులలో సైనిక కేంద్రీకరణం

కెయిరో, డిసెంబరు 7:— బల్గేరియా - టర్కీ సరిహద్దులలో జర్మనులు బల్గేరియనులు తమ సేనల కేంద్రీకరించుచుండిరను వదంతులు ధృవపరుపబడలేదని ఒక పెద్ద బ్రిటిషు అధికారి నేడు దిలిపెను.

భారత దేశమున మరణసంఖ్య

ఆరోగ్యశాఖవారి చిత్రపటము

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, డిశంబరు 7:— సర్ జోగేంద్రసింగుగారి ఆహారశాఖ యిటీవల తయారుచేసిన చిత్రపటమువల్ల సాధారణ మరణసంఖ్యలోను, శిశుమరణ సంఖ్యలోను భారతదేశము ప్రపంచమునందన్ని దేశములకంటె మిన్నగా నున్నదని తెలియవచ్చుచున్నది. భారతదేశమునందలి జీవితప్రమాణము, జననసంఖ్య గూడ అన్ని దేశములకంటె తక్కువగా నున్నది. జననసంఖ్య విషయమున సిలోనుకు రెండవస్థానము లభించుచున్నది. భారతదేశమున మరణసంఖ్యలో పధ్యరాష్ట్రములకు ప్రథమస్థానము, అజ్మీరుకు ద్వితీయస్థానము, ఒరిస్సాకు తృతీయస్థానము లభించుచున్నది. అన్ని రాష్ట్రములకంటె సింధులో మరణముల సంఖ్య జననముల సంఖ్య తక్కువ. బీహారులో శిశుమరణసంఖ్య తక్కువ. భారతదేశములో కలరా, మశూచీ, ప్లేగు మున్నగు జాడ్యములు లెంత యెక్కువగా వ్యాపించియున్నదో మాపు చిత్రపటసంపుటిని ఆరోగ్యశాఖవారు తయారు చేసియున్నారు.

ఒరిస్సా క్షామనివారణ

ద. ఆఫ్రికాభారతీయుల సహాయము

కటకము, డిశెంబరు 7:— ద. ఆఫ్రికా భారతీయుల పక్షమున కొక క్షామనివారణ కేంద్రమును స్థాపించుటకై గాంధిమహాత్మునికుమారుడగు మణిలాల్ గాంధిగారు 1500 రూపాయలును, జహాన్ బర్గు భారతీయులు 982 రూపాయలును ఒరిస్సారిలీఫ్ కమిటీవారికి పంపిరి. ఈ ద్రవ్యముతో గంజాముజిల్లా పలాంగునందొక కేంద్రము నేర్పరుప కమిటీవారు నిశ్చయించిరి. ఎస్. ఎమ్. జోషీగారి ద్వారా లండను ఇండియా రిలీఫ్ కమిటీవారు ఒరిస్సా రిలీఫ్ కమిటీకి 5 వేల రూ పంపిరి.

బెంగాలు, ఒరిస్సాలలో 6 అనాథశరణ్యాలయములను నేర్పరుచుటకు అ. భా. మహిళాసభవారు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌పతి అధ్యక్షతను నిశ్చయించిరి. ఇందుకై వారు ద్రవ్యము వసూలు చేయుచున్నారు.

లండను, డిశంబరు 7:— ఫ్రాన్సు బంధవిముక్తి కాగానే అక్కడి ప్రజాప్రభుత్వం స్థాపించే విషయమై ఫ్రెంచి జాతీయ దాస్యవిమోచన సంఘము అల్జీరుర్సునందు జనవరిలో ఆలోచించునని అల్జీయర్సు రేడియో ప్రకటించెను.

దేశరక్షణ శాఖా సభ్యుని హెచ్చరిక

కలకత్తా, డిసెంబరు 7:— నేడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశములో ఇండియా ప్రభుత్వ దేశరక్షణశాఖ సభ్యుడగు సర్ ఫిరోజ్ ఖాను నూనుగారు ఆదివారం కలకత్తా దాడిమూలకముగా సంప్రాప్తమైన పౌరరక్షణ సమస్యలనుగూర్చి ప్రస్తావించుచు యిట్లు చెప్పిరి:—

విమానదాడి హెచ్చరిక జరుగగానే ప్రతివారు షెల్టర్లలో తలదాచుకొనవలెను. ఆదివారం ఉదయము జరిగిన దాడిలో ఒకానొక ప్రాంతమున దాదాపు 80 మంది గాయపడిరి. వీరిలో 25 మంది నూటిగా బాంబుపడిన ఒక భవనములో గాయపడిరి. వీరిలో 10 మంది మరణించిరి. 15మంది గాయపడిరి. తక్కిన 55 గురు వీధులలో నిలుచునియుండగా మన విమాన విధ్వంసక శతఘ్నికల నుండి పడుచుండు తునకలవల్ల గాయపడిరి. శలదాచుకొని యుండినచో వీరిలో నెవ్వరు గాయపడి యుండెడివారుకారు. షెల్టర్లలో నున్నవారు సురక్షితముగా నుండిరి ప్రజలు నిబ్బరముగా నున్నందుకును, పనిపాటలు యథాప్రకారము జరుగుచున్నందుకును సంతోషించుచున్నాను.

కప్పులేని సొరంగములోనికి వెళ్లుటకు ప్రజలు అయిష్టత జూపుచున్నారని నేనంగీకరింతును. ఈ సొరంగములు లోతుగా లేవనియు, ప్రజలు నిర్భయముగా వానిలో నుండవలసినచో కప్పు అవసరమనియు వారనుచున్నారు. చక్కగా నిర్మింపబడిన సొరంగము లెన్నియున్నను యెక్కువకాలని అధికారులు గ్రహించుచున్నారు.

సర్ నాజీముద్దీన్

ఇటుకలు, స్థలము లేకపోవుటవల్ల కప్పుగల షెల్టరులను తాము యెక్కువగా నిర్మింపజాలకపోయిరనియు, కప్పుగల షెల్టర్లు లేనప్పుడు కప్పులేని సొరంగములలోనికి వెళ్లుట మంచిదనియు ప్రధాని సర్ నాజీముద్దీన్ గారు చెప్పిరి. కప్పులేని సొరంగములలోనివారు పైనుండి పడు గుండుతునకలవల్ల గాయపడు అవకాశమున్నను గుడిసెలలోనుండుటకంటె మేలని ఆయన చెప్పెను.

ఏ. ఆర్. పి. యేర్పాట్లకు సంబంధించిన అనేకవిషయములు సభలో చర్చింపబడెను.

బెంగాలులో వైద్యసహాయమునకు స్కీము

కలకత్తా, డిశంబరు 7:— బంగరాష్ట్రములో వైద్య సహాయమునకును, అంటువ్యాధుల నివారణకును బెంగాలు ప్రభుత్వమువారొక స్కీమును వెంటనే అమలుచేయ బోవుచున్నారు. దీనికి 67 లక్షల రూపాయలు ఖర్చగును. ఆదనపు చికిత్సాకేంద్రముల నేర్పరుచుటయు, ఆదనంగా వైద్యులను నియమించుటయు, మందులను స్వీకరించుటను విరివిగా సరఫరాచేయుటయు ఈ స్కీము ఉద్దేశమైయున్నది. ఇందు విషయమై బెంగాలు ప్రభుత్వమువారొక ప్రకటన గావించుచు, తిండి లేకపోవుటవల్ల మలేరియాను గుర్తైనవారి చికిత్సకును, కలరా, మశూచి నరికట్టుటకును, క్షామమువల్ల యువకుల ఆరోగ్యము స్థిరముగా పాడుకాకుండచేయుటకును ఈ చర్యలు తోడ్పడునని చెప్పుచున్నారు.



జబ్బుపడి నేనిన వర్షాత ధిరిగి కొద్ది కాలంలో బలంచేకూరుటానికి; తల్లులు కానున్నవారు. బిడ్డ తల్లులు తమ బలాన్ని కాపాడుకోడానికి, తిరిగి బలం పొందడానికి; మలేరియావల్లను, ఇంకా ఇతర జ్వరాలవల్లనూ తిరిగిన రక్త వివర్ధతన కలిగినప్పుడు; ఏ. బి. సి విటమిన్లు లోపించినప్పుడు; అన్ని నిరములయిన బలహీనతకు విటోఫెరిన్ ఉత్తమ రసాయనము. మూడ్లు బాగాలు, తేనే లాగాలంతో చదరంగా తయారుచేసిన విటోఫెరిన్ టేబుల్స్ అనగా చదువుచున్న పిల్లలు, చాపలను పేరాట్టును.

విటోఫెరిన్

సెల్లింగ్ ఏజంట్లు: బెర్డ్ అండ్ కో. లిమిటెడ్

V8K-1-TG

అమ్మకము

(1) విశాఖపట్టణం టౌన్‌లో సర్వే జిల్లా నెం. 17 రు యు. 4-96 నెం. జమీందారీ జీరాయితి మెరకభూమి (నివేశన స్థలము) వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీకి దగ్గర.

(2) విశాఖపట్టణము తాలూకా, మర్రిపాలెం గ్రామంలో, నెం. 18 రు పట్టా, యు. 1-34 నెం. జమీందారీ జీరాయితి భూమిన్నీ తోట యున్నూ. వివరములకు:—

టి. జి. దాస్,
392, మింట్ స్ట్రీట్, మద్రాసు.

సెండరు నోటీసు

1-1-44 మొదలు 31-12-44 వరకు 12 నెలలు యింజన్ బూడిద, కాలిపబొగ్గుకాములకు టెండరు నోటీసు.

ఎస్. ఐ. రైల్వే, మోటర్ అండ్ బ్రాడ్‌గేజ్ సెక్షనుల యింజన్ బూడిద, కాలిపబొగ్గు 1-1-1944 మొదలు 31-12-44 వరకు 12 నెలలు కొనుటకు సీలుచేసిన టెండర్లు తిరుచునాపల్లిలో ఎస్. ఐ. ఆర్. కంపెనీ లిమిటెడ్, యేజంట్ అండ్ జనరల్ మేనేజరుగారిచే 5-1-44 బుధవారం మ॥ 11 గం॥ల వరకు తీసికొనబడును.

తిరుచునాపల్లి వర్క్‌షాప్ ఎస్. ఐ. ఆర్ కంపెనీ, లిమిటెడ్, చీఫ్ మెకానికల్ యింజనీరుగారివద్ద సెట్టు 1 కి రు. 2/-లు చెల్లించి కొనవలెను. యీ సొమ్ము వాపసు చేయబడదు. టెండరు ఫారములు కాంట్రాక్టు వివరములు వగైరాలతో సప్లయిచేయబడును.

సౌత్ యిండియన్ రైల్వే కంపెనీ, లిమిటెడ్ (ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేటుకాబడినది)

తోట విత్తనములు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు	రు. 1-8-0
,, ,, ఇంగ్లీషు కూరలవిత్తనములు	రు. 3-0-0
,, ,, యిండియన్ కూరలవిత్తనములు	రు. 1-8-0
,, రకాలు పండ్ల చెట్లవిత్తనములు ...	రు. 6-0-0
,, వృక్షాల రోపాలవి విత్తనములు ...	రు. 6-0-0
,, రకాల గోటులు	రు. 6-0-0

ఎం. దేవప్ప అండ్ సన్,
నర్సిస్టు, బెంగుళూరు సిటి.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి నీట్లుగనే పంపిన దేవీమహిమచే ఫలితము వ్రాసి మీనీట్ల కవరుసహా పంపుటకు రు 1/12/ సంగీర ఫలితం నెలలవారీ రు 2.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

ఏజంట్లు కావలెను

శుద్ధమైన కాశ్మీరపు ఉన్ని పౌను రు. 12 పుల్ ఓవర్సు 1కి రు. 6 మఫ్‌లరు 1కి రు. 5
G (2-85)
ALLIED TRADERS,
LAHORE.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

స్టాకిస్టులు: దాదా అండ్ కో., మద్రాసు.
డిస్ట్రిబ్యూటర్లు:
యి. సి. ఎం., పో. బా. 250, మద్రాసు.
అందరు కెమిస్టులు, డ్రగ్గిస్టులవద్ద దొరకును

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ఫలములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 Calcutta.
సోలిస్టిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తెణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను వత్సర మార్గశీర్షశుక్ల త్రయోదశి 1943 నం॥ డిసెంబరు 9 గురువారం

సూర్యోదయం 10-37 భ సా. 5-41 సర్వత్ర తె 5-47 ల 7-20 కు.

శు॥ చతుర్దశి డిసెంబరు 10 శుక్రవారం

సూ॥ చతు రా 10-13 కృత్తి సా 5-46 సర్వత్ర రు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ మార్గశీర్ష శు॥ ద్వాదశి బుధవారము

టర్కీ సందిగ్ధస్థితి

టర్కీ నాయకు లింతవరకు అనుపమాన మగు రాజనీతిజ్ఞతతో సంగ్రామాగ్ని జ్వాలలో దగులుకొనకుండ చాకచక్యముగ తప్పించుకొని వచ్చుచున్నారు. టర్కీ యుద్ధారంభమునకు పూర్వము బ్రిటను ఫ్రాన్సులతో గావించుకొనిన ఒడంబడికి ప్రకారము—మధ్యధరాసముద్రము సంగ్రామము సంభవించుచో, టర్కీ ఫ్రాన్సు బ్రిటనులతోకలసి శత్రులపై యుద్ధమును సాగింపవలసియుండెను. ఫ్రాన్సుపై ఇటలీ 1940 లో యుద్ధము ప్రకటించినపు డీయొడంబడిక ప్రకారము, టర్కీ గూడ మిత్రరాజ్యములపక్షమున యుద్ధమున ప్రవేశింపవలసినది. కాని టర్కీ అటుల ప్రవేశింపక తటస్థముగనే యున్నది. అయినను దానిని బ్రిటన అపార్థ మొనర్చుకొనక తొల్లింటి వలెనే మైత్రి పాటించుచున్నది. అంతియగాక బ్రిటను అమెరికాలు, టర్కీకి ఆయుధముల సప్లయిలను, అరువుకవులు సౌకర్యములను గూడ అధిక మొనర్చినవి. టర్కీ-ప్రభుత్వముయొక్క అచంచల మైత్రి కుందును ఋజుప్రవర్తన యందును బ్రిటను అమెరికాలకు గల గాఢ విశ్వాసమున కిది నిదర్శనము అటు అక్షరాజ్యములు గూడ టర్కీ మెడల ఇంచుమించు అట్టి విశ్వాసమునే ప్రకటించుచున్నవి. జర్మను రాజ్యతంత్రము ఎట్టి విషమ పరిస్థితిందును గూడ టర్కీ తాటస్థ్యమును భంగపరుచుటకు సాహసింపలేదు. టర్కీ ఈ విధముగ ఉభయ పక్షములును గూడ తన తాటస్థ్యము చాలకాలము మన్నించునటకు పొనర్చుకొనుట సామాన్య విషయము గాదు.

కాని ఐరోపాసంగ్రామము తుది రంగముల సమీపించుటతో, టర్కీ తన తటస్థభావమును మార్చుకొనవలసిన పరిస్థితు లేర్పడుచున్నవి. కెయిరో నగరమున రూజ్వెల్టు చర్చిలు, సోవియటు ప్రతినిధులకును, టర్కీ ప్రభుత్వాధ్యక్షుడగు ఇనూనూరుకును జరిగిన సంప్రదింపులవిషయమునకు సంబంధించినవే టర్కీ తన సైనికస్థితిబలపర్చి అక్షరాజ్యములు మిత్రమండలిపై దీయ బెబ్బను తప్పించుకొనుటకును తిరిగి అక్షరాజ్యములపై బెబ్బ దీయుటకునుగూడ మంచి అనుకూలమగు స్థితియందున్నది. హిట్లరు, రష్యాపైబడుటకు పూర్వము టర్కీ మీదుగా మధ్యప్రాచ్యమును ప్రవేశించియున్నయెడల మిత్రమండలిస్థితి చాల ప్రమాదకరమై యుండెడిది. అపుడు టర్కీ తాటస్థ్యమును రక్షించుకొనుటకు గన్పరచిన కృతనిశ్చయము వలన మిత్రమండలి కాప్రమాదము తెప్పెను. జర్మనీ ఇపుడు అన్యదేశములపై దండయాత్ర ఆశలు దక్కి ఆత్మరక్షణ వ్యూహము నందు నిమగ్నమై యున్నది. ఈ సమయమున టర్కీ మిత్రరాజ్యములతో చేరి బల్గేరియా రుమేనియాలమీదుగా, జర్మనీపై సంగ్రామము సాగించినను లేక, మిత్రసేనలు బాల్కనులలో ప్రవేశించుట కితర విధములగు సౌకర్యముల నొసగినను, జర్మనీని అతిత్వరితముగ శిథిలపరచుటకు తోడ్పడగలదు. అందుచే, చర్చిలు రూజ్వెల్టు లుభయులును గూడ, టర్కీని, బహిరంగముగ మిత్రమండలిని చేరవలెనని శాయశక్తుల ప్రోత్సహించుట సహజము.

ఇదిగాక, టర్కీకిని, బాల్కను రాష్ట్రముల భవిష్యత్తునకు సంబంధించిన రాజకీయ సమస్యలునుగూడ కెయిరో చర్చలయందు ప్రాధాన్యత వహించి యుండును. టర్కీ మొదటినుండియు బాల్కను రాష్ట్రములలో నొకటిగ పరిగణించుకొనుచున్నది. బల్గేరియా రుమేనియా, యుగోస్లావియా మొదలగు బాల్కను రాష్ట్రములకును, టర్కీకిని గల సంబంధములు అంద రెరింగినదే. కాని బల్గేరియా మొదలగు బాల్కను రాష్ట్రములలోని ప్రజలు, తమ స్లావుజాతీయులనియు అందుచే నా దేశము వ్యవహారములలో తనకు గూడ సంబంధము గలదనియు రోమనియటు రష్యా గూడ దెలుపుచున్నది. దీనికితోడు, డార్డినలు జలసంధిపై తనకు గూడ అధికారముండవలెనని రష్యా ప్రభుత్వము నొక్కి వాదించుచున్న వాదము గూడ కొత్తదిగాదు. బాల్కనులలో మిత్రరాజ్యములు దండయాత్రను సాగించుటకు పూర్వమీ వివాదముల పరిష్కరించుకొనుటవసరము; టర్కీ మిత్రమండలిని చేరి శత్రువరాజయమునకు ఇప్పటికంటె అధికముగ తోడ్పడునెడల, బ్రిటన అమెరికాలు ఈ వ్యవహారములలో టర్కీపై నెక్కువ అభిమానమును గన్పరుచుటకు వీలుండును.

కెయిరో సంప్రదింపులు ఫలితముగ టర్కీవదలి మిత్రమండలిలో చేరి, జర్మనీపై యుద్ధము ప్రకటించుట కెంతవర కంగీకరించునదియు చెప్పుటకష్టము. కాని టర్కీకిది గొప్పసందిగ్ధసమస్యయని అంగీకరింపక తప్పదు. టర్కీ సరిహద్దులకు పొరుగుననే జర్మను సైనిక కేంద్రములున్నవి. టర్కీ మిత్రమండలిని చేరిన దని తెలియగనే జర్మను యుద్ధయంత్రము తన మారణశక్తి నంత నొక్క మారు టర్కీపై ప్రయోగింప వచ్చును. ఇది గాక, సంగ్రామానంతరము మిత్రరాజ్యములు నెలకొల్పవలసిన 'శాంతి' టర్కీ ప్రజల కనుమూములు గల్గించుచున్నది. ప్రపంచమందంతను తమ నాయకత్వమును నెలకొల్పుకొనుటకు బ్రిటను, అమెరికా, రష్యా లొనర్చుచున్న ప్రయత్నములకును "అక్షరాజ్యము లేర్పరుచుకొనిన సంగ్రామలక్ష్యములకును భేదము లే"దనియు, ఇట్టి ప్రపంచ వ్యవస్థ టర్కీ ప్రజలకు త్సాహము గొల్పజాల దనియు 'యులుస్' పత్రిక రాజకీయ విలేఖరి వ్రాసెను. టర్కీ రాజకీయనాయకుల అభిప్రాయము లింతకంటె భిన్నముగ నుండు నని తలచుట కాధారము లేదు. ఇట్టిస్థితిలో టర్కీ ప్రభుత్వము చర్చిలు - రూజ్వెల్టుల అశల నెంతవరకు సఫలపరచునో చూడవలసి యున్నది. ఆ విషయమెటు లున్నను ఈ సమావేశము నాజీ నాయకుల ఈ కలవరమును గల్గించుట నిశ్చయము.

స్మట్సు సేనాని ఉపన్యాసం

ప్రభుత్వవిధాన సూచకము కాదని ఆట్లీ ప్రకటన

వెస్టమినిస్టరు, డిశంబరు 7:— జనరలు స్మట్సుగారి యిటీవలి ప్రసంగ బ్రిటిషు ప్రభుత్వవిధానము సూచించు ప్రకటన కాదని యీదినం కామన్సు సభలో శ్రీ ఆట్లీగారు ప్రకటించిరి. దీనానంతరం ఫ్రాన్సు ఒక గొప్ప దేశమండదని బ్రిటను దీనదేశమనుచని స్మట్సుగారి గావించిన ప్రసంగం వారు యుద్ధక్యాబినెటులో శాశ్వతాలక సభ్యులైయుండుట బట్టి ప్రభుత్వంవారి అభిప్రాయము వెల్లడించుచున్నదా యని కార్మిక సభ్యుడు ఇ షిన్‌వెల్‌గారు తెలిసికొనవోరిరి.

ఆట్లీగారు ప్రత్యుత్తరమిస్తూ యిట్లనిరి. "ఆ ప్రసంగం ఒక పైరవేటు సభలో యిస్తానోట్టేగా గావించబడినది. గాని అందులో అధికార విధానమేమీ సూచింపబడలేదు. యుద్ధానంతర సమస్యలగూర్చి వారిత స్వంతభావాలను కొన్ని సూచించినది ప్రభుత్వవిధానము గూర్చి ప్రకటన కాదని నిమ్నర్థగా స్మట్సుగారే యుండుట తెలిపిరి.

ఫ్రాన్సు తన పూర్వప్రాముఖ్య స్థానమల్లీ పొందగలుగునని రాజుగారు బల్లీ భావమే యిప్పటికి బ్రిటిషు ప్రభుత్వవిధానము సరిగా వివరిస్తున్నది.

టర్కీ ఆగ్రహావేశం

స్మట్సు వ్యవహారం

అంకారా, డిసెంబరు 7:— జర్మనులు ఇంటున్నట్లు మాస్కో సదస్సు విఫలమైంది గనక హెహరాన్ సదస్సు జరిగిందని టర్కీ ప్రజలు భావించుచున్నారనీ పైపెచ్చు ప్రత్యేకంగా తత్వగ్రహణం కావిస్తున్నారనీ "ఉలస్" పత్రిక రాజకీయ విలేఖరి హెహరాన్ కెయిరో సమావేశాలపై వ్యాఖ్యానిస్తూ వ్రాసిన వ్రాతలోని అంశములను అంకారారేడియోలో ప్రకటించారు.

జనరల్ స్మట్స్ ప్రసంగం టర్కీకి ఆశాభంగం కలిగించిందని ఆ విలేఖరి స్పష్టీకరించాడు. అక్షరాజ్య ఆదర్శాలపట్ల స్మట్స్ ప్రసంగంలోని భావాలకు ఆయనకు తారతమ్యత కనుపించలేదు. అట్లాంటిక్ ప్రణాళికకు ఆ ప్రసంగం భిన్నంగా తోచింది. పెద్ద పెద్ద రాజ్యాలు కలిసి నియంతృత్వం వహించుచుండుట టర్కీ-ప్రజలకు ఎంతమాత్రం సమ్మతంకాదు. చూడరాజ్యాలు మాత్రమే ప్రపంచ వ్యవహారం సమస్తం నిర్ణయించగలవని ఆశించుట శుద్ధ అన్యాయమైన మాట తమ ఆశయాలకు నియంతలు దుర్వినియోగం చేయగలని హామీ ఇచ్చినంత మాత్రాన సరిపోదు.

ఆ విలేఖరి ఆ తర్వాత యిలా అని వ్యాఖ్యానం సాగించాడు: "ఇటీవల సమ్నర్ వెల్స్ వ్రాసిన కొన్ని వ్యాసాలలో ప్రపంచ పునర్నిర్మాణం ప్రజాతంత్రతరీతిగ జరుగుతుందని చదివినాము. ఆ అభిప్రాయాలలో స్మట్సు భావాలకంటె సమ్నర్ వెల్స్ భావాలు మిత్రరాజ్య ఆదర్శములకు చాలా రాపులో నున్నవి. అంకారాలో ఆ భావములను గ్రహించి అందరం హర్షించాము.

"టర్కీ స్వాతంత్ర్యాన్ని కోసం సమరం సాగించినట్లే మైనా స్వాతంత్ర్యంకోసం జపానుపై ఎదిరించి పోరాడుచున్నదని పెర్ల్ హార్బర్ ఈ దంతంతో జపానుపని ఇక అయిపోయిందని టర్కీ నిశ్చయించింది. దూరప్రాచ్యయుద్ధం కూడ యీవారపు మధ్యస్థంలో ఒక భాగంగానే టర్కీ పరిగణించింది. మానవకల్యాణంకోసం జరిపే ఈమహాయుద్ధంలో అమెరికాకు విజయం చేకూరుగాక!"

రాజుగారికి ఇంప్లుయంజా జబ్బు

కొన్నాళ్లు విశ్రాంతి అవసరం

లండను, డిశంబరు 7:— బకింగుహామ్ రాజమందిరమునుండి యీ క్రింది అధికార ప్రకటన వెలువడెను.

రాజుగారు యింప్లుయంజా జ్వరంతో జబ్బుగానున్నారు. కొన్నాళ్లవరకు వారి నుంచం మీదనే యుండవలసి యుండును. వారి జబ్బు విశేష మంగోళ్ళకరముగా చేరకపోయినప్పటికి జాగ్రత్త వహించుటకు వారిని మంచంపుండి కదలకూడదని వైద్యులు సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

బ్రిటనులో యుద్ధపని కొన్నివారాలలో యింప్లుయంజా జ్వరం చాలా ప్రాంతాలలో వ్యాపించియున్నది. అయితే అదృష్టవశమున రాజుగారి జబ్బు ప్రమాదకరంగా లేదు. ఈవార్తతో అన్నిచోట్ల కాలా వ్యాపించియున్నదని ఫ్యాక్టరీలు, ఆఫీసులు యితర స్థలాలలోని ఉద్యోగులు చాలామంది గైరుహాజరై యుంటున్నారు.

టర్కీ యుద్ధంలో దిగుతుందా?

పత్రికల వ్యాఖ్యలు

లండను, డిసెంబరు 8:— మధ్యప్రాచ్య సమావేశానికి లండను పత్రికలన్నీ చాలా ప్రాధాన్య మిచ్చినవి. బాల్కనులలో మిలిటరీ విషయములనుగూర్చి భవిష్యత్ సమస్యలనుగూర్చి ఇనేనూతో ఒక నిర్ణయానికి వచ్చినటానికి సందేహం లేదని డెయిలీమెయిల్—రాజకీయవిలేఖరి వ్రాసినాడు. కెయిరోలో అనేక పుకారులు బయలుదేరినవి. టర్కీ-ప్రభుత్వం ప్రకటనేనేదా ఏదంగతి తెలియదు జర్మనీతో యుద్ధానికి టర్కీగూడా పూర్తిగా దిగేటట్లయితే మిత్రులు పూర్తిగా సైనిక సహాయం ఇస్తామని వాగ్దానం చేసినట్లనీ, లేకపోతే చర్చలు ఇంత దీర్ఘంగా సాగివుండవనీ అనుకుంటున్నారు మిత్రరాజ్యాలు టర్కీలోని విమాన నౌకాశ్రయాలను ఆడిగినవట. అని ఇచ్చే బదులు ఏమంగా యుద్ధంలో దిగటానికి అటంటే మేమని టర్కీ అభిప్రాయం. అక్షరాజ్యాలు ఎదురుకొంటే టర్కీకి సహాయం చెయ్యటానికి మిత్రరాజ్యాలు సంసిద్ధంగా వున్నయి. ఏమైనా త్వరలోనే కొత్త హామీతో టర్కీపై ఖరి వెల్లడి అవుతుందనుకుంటున్నారు.

ఏవో పెద్దవిషయాలు ఆలోచించటానికాకపోతే పాశ్చాత్య నాయకులు ఇనేనుతో కలుసుకుంటారని డెయిలీ మెయిల్ వ్యాఖ్యానిస్తోంది.

దిగకపోదనేందుకు సూచనలు

ఉత్తరాఫ్రికాలో టర్కీ మిలిటరీ పుస్తకాలు లేకపోవటంవల్ల అక్కడ్డవపరమైతే తప్ప టర్కీ యుద్ధంలో దిగదని లేట్ న్యూస్ పత్రిక డెయిలీ ఎక్స్‌ప్రెస్ వ్రాస్తోంది.

పైపెచ్చు ఇల్లా వ్రాస్తోంది. "అస్కారా నుండి వారపరూ నల్లసముద్ర ప్రాంతాలు మూసివేయగా టర్కీ మంచి బందోబస్తు చేసింది. టర్కీ ఎటువైపు మొగ్గుతుందో ఇదివరకే స్పష్టమైంది.

బుడాపెస్టు రేడియో కథనం

బుడాపెస్టు రేడియో ఇటుల తెలుపుచున్నది:— కెయిరోలో ఆంగ్లో అమెరికన్ నేతలతో టర్కీ-అధ్యక్షుడు కలసుకున్నాడన్నవార్త సోఫియాలో సంచలనం కలిగించింది. అతనితో బాటు చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఒక్కరూ వున్నారు. విషయం అక్కడకు వెళ్లిన విషయాన్ని పత్రికలన్నీ వ్రాసినవి. బల్గేరియా ప్రధాని టర్కీ రాయబారి వర్మన మిచ్చారు. అనంతరం మంత్రివర్గ సమావేశం జరిగింది. కెయిరో సమావేశాన్ని గూర్చి చర్చించటానికే ఇది జరగిందనుకుంటున్నారు.

టర్కీ పత్రిక వ్యాఖ్య

ఉలస్ అనే టర్కీకు పత్రిక యిటుల వ్రాయుచున్నది:— మాస్కో టెహరాన్ సమావేశాలవల్ల జర్మనీకి విజయాశ పూర్తిగా పోయింది. రాబోయే శీతాకాల పరిస్థితులు నదుర్కొనటానికి జర్మనీ తన సైనికబలపై ఆధారపడాలి.

(1-వ పేజి తరువాయి)

ఇనేనూ సంప్రదింపులు

కెయిరో, డిసెంబరు 7:— బాల్కన్ రంగానికి సంబంధించిన మిలిటరీ, రాజకీయ వ్యవహారములపై ఇనేనూ, చర్చిల్, రూజ్‌వెలులు సంప్రదించుకున్న ఒడంబడికలు కుదుర్చుకున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ సంప్రదింపులలో, యుద్ధంలో ఇప్పటికన్న యెక్కువ శ్రద్ధ టర్కీ వహించవలసిన విషయం, మిత్రమండలిపట్ల టర్కీకి గమనార్హమైన ఆచరణయోగ్యం చేయవలసిన గతి వచ్చినదనిపించిన అనుకుంటున్నారు.

లొబ్బాగిల్‌తో ఆడోర్స్ ఒడంబడిక చేసుకున్నట్లే టర్కీతో మిత్రులమిలిటరీ వ్యవహారాలకి అనువైన ఏర్పాటులు చేసుకోవేందుకు మాటలాడుకొని పుంజకచ్చునని అంటున్నారు.

టర్కీకి బాల్కను రంగంలో గల ప్రాధాన్యం సంగతి కూడా చర్చకు వచ్చి వుండవచ్చును.

రష్యా-టర్కీ సంబంధాలు బాల్కన్ రంగంలో, మధ్యాబ్రిరంగంలో అరేబియా రాజ్యాలను యుద్ధానంతరం ఎదుర్కొనగల ప్రాంతీయ సమస్యలనుంచి కూడా చర్చకు జరిపివుండవచ్చును.

బాల్కన్ రంగంలో టర్కీ ప్రాముఖ్యం

కెయిరోనుండి అమెరికా రేడియోలో నేడు ఇలా ప్రకటించారు:—

"టర్కీ తటస్థత ఖరి మానుకున్నదంటే బల్గేరియా, రుమేనియాలలో ఫాసిస్టు విరుద్ధమైన తిరుగుబాట్లు మరింత విపరీతమవుతవి. డాన్యూబు జలసంధి సందర్భంలో చిక్కు సమస్య ఏర్పడుతుంది. బ్రిటిషనవలసినవారికి టర్కీ-భూభాగంలో మార్గం ఏర్పడుతుంది.

"జర్మనులు విమానాల మైదానములలోకి నేనులను మరలించుకో పోవచ్చును. జనరల్ స్మట్సుజోస్యం ఫలించి, అక్కడే రెండవ పదంచ సంగ్రామంలో చివరి యుద్ధఘట్టం ఏర్పడవచ్చును."

'1944 లో తప్పక విజయం మనదే'

కెయిరోలో చర్చిల్ ప్రసంగం

లండను, డిసెంబరు 7:— యుద్ధం మిత్రమండలికి అనుకూలం సాగుతున్నప్పటికీ శత్రుశక్తిని ఉదాసీనభావంతో పరిగణించరాదని కెయిరోలో ఒక సైనికబృందానికి ఉపన్యాసమిస్తూ చర్చిల్ ప్రకటించాడు. యుద్ధంలో ఓడిపోతే తనపని సున్నే అని శత్రువుకు తెలుసును గనుక చివరవరకు శత్రువు మొండిగా నిలిచి పోరాడతాడని ఆయన అభిప్రాయపడినాడు.

టర్కీలో మళ్లీ కొత్తగా భూకంపం

550 జనులు చనిపోయిరి

లండన్, డిశంబరు 7:— టర్కీలో అనటోలియా యీరాజ్యప్రాంతమున ఎర్జాన్ అనే భాగమందు మళ్లీ కొత్తగా భూకంపం సంభవించి రెండు గ్రామాలు నాశమైనట్లును 550 మంది చనిపోయినట్లును జర్మను వార్తాసంఘం ప్రకటించెను. ఈ ప్రాంతంలో నవంబరు మాసమున తీవ్రముగా భూకంపములు వచ్చియుండెను. గత పక్షంరోజులలో భూకంపంవలన టర్కీయందు 4200 మంది చనిపోయిరి 0 వేలమంది యిండ్లు కోల్పోయినవారైరి.

మాస్లిని నిర్బంధించాలని ఆందోళన

వెస్టమినిస్టరు, డిశంబరు 7:— మాజీ ఫాసిస్టునాయకుడు సర్ ఆస్వాల్డ్ మోస్లీ విడుదలకు అసమ్మతి తెలుపుటకు పార్టమెంటులో యీదినం సభ్యులు సమావేశమైనపుడు సుమారు 1200 మంది ఫాక్టరీ కార్మికులు పార్లమెంటు వెలుపల మోస్లీని నిర్బంధించాలనే ప్రకటనలతో కేకలోను ఆందోళనగావించిరి.

అమెరికాలో 1¼ లక్షల విమానాలు తయారైనవి

వాషింగ్టన్, డిశంబరు 8:— అమెరికాలో 150000 వ యుద్ధవిమానం తయారై యీదినం ఫాక్టరీనుండి బయటకు వచ్చినదని యుద్ధ ఆయుధ సామగ్రి డైరెక్టరు ఫ్రాంకు బయర్లీన్ గారు యీ దినం పెరల్ హార్బరు సంఘటన వార్షిక బ్రాడ్కాస్టు ప్రసంగంలో తెలిపిరి.

మార్షల్ దీవులపై అమెరికనుల దాడి

వాషింగ్టన్, డిసెంబరు 6:— అమెరికా నౌకాదళం జపాను పరిపాలనలోనున్న మార్షల్ దీవులపై డిసెంబరు 4 దీనాడి సాగించెను. రేడియో వార్తకు వుంటం అవసరమగుటవల్ల వివరములు తెలియవస్తుటలేదు. గిల్బర్టు దీవులకు వాయవ్యమున కారోలిన్ దీవులకు తూర్పుగమున 500 మైళ్ల దూరమున మార్షల్ దీవులన్నవి. నానా జాతిసమితి వీటిని జపాను మాండేటు పాలనకు వప్పజెప్పినది. ఇవ్వట జపానకు ముఖ్యమైన స్థావరము లున్నవి.

హూవాన్ ద్వీపకల్పంలో పురోగమనం

పైసిఫిక్, డిశంబరు 7:— హూవాన్ ద్వీపకల్పంలో ఆస్ట్రేలియన్ సేనలు రెండుమైళ్లు పురోగమించినవి, అని మెకార్థర్ కార్యాలయమందని ప్రకటన వెలువడినది. న్యూబ్రిటనుకు ఈశాన్యమున 6,000 టన్నుల జపాను సరుకుతాలను ఒక బాంబుదాడిలో విమానం అగ్నిపాజేసెను. ఆగస్టాబే ప్రాంతములు జపానుస్థావరములపై మిత్రసైకలు ఫిరంగిసుండ్లను వర్షించెనట్లు సెప్టరు అగ్రమున 155 టన్నుల బాంబులను మిత్రవిమానములు పడవేసినవి.

రాబాల్‌పై రెండుగంటలసేపు ఆస్ట్రేలియను విమానములు బాంబులు వర్షించినవి. లాసవాయి విమానాశ్రయంపై ముంబలలేదెను. సింప్సను హార్బరాశ్రయంలో ప్రవేశించుచున్న ఒక జపాను కాలాన్నియపై దెబ్బపడెను. ఇంకనవరకు రాబాల్‌పై ఇంతపెద్ద విమానదాడి జరుగలేదు.

క్రీందీపపైనున్న బోయిలూపై మిత్రవిమానములు బాంబులువేసినవి. సేకలోసింధ శాఖవద్ద 1500 టన్నుల శత్రుసరుకు నాశనంచుబడెను. పైపెనాతీరాలకావల ఒక కర్రపై నాకపై మనవిమానములు బాంబులు వేయగా అది మండిపోయెను.

న్యూగినీలోరాటములో ఆస్ట్రేలియన సేనలు పాల్గొనుచున్నవి. ఫిల్ఫిన్ పతనంలో మీరు ప్రధానపాత్రవహించిరి.

చాంగ్టాను జపానువా రాక్రమించిరి

చుంకింగ్, డిసెంబరు 7:— టంగ్‌టింగ్ సరస్సునకు పశ్చిమమున నున్న చాంగ్‌టా జపానువారి వశమైనదని చైనా ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

సంస్థానముల సమ్మేళనం

రాజప్రతినిధి ఉత్తర్వు చెల్లదను తీర్పు

అహ్మదు, డిసెంబరు 7:— కథియవారుమండలి చిన్న సంస్థానములను పెద్ద సంస్థానములతో సమ్మేళనము చేయు విషయమై రాజాగారి ప్రతినిధి గావించిన ఉత్తరువు చెల్లదనియు, అశాస్త్రీయమైనదనియు, జుడిషల్ కమిషనరు గా॥ జేవిస్, కపిళ్వరు, రావు బహద్దూర్ ఎల్మాగారలతో కూడిన స్పెషల్ బెంచివారుభద్యాలూ కాకేసులో తీర్పుచెప్పిరి. ఈకోర్టునుండియు, ఇతర ఏజన్సీకోర్టులనుండియు పెండింగు కేసులను యితర సంస్థానముల కోర్టులకు మార్చుటకూడ శాస్త్రవిరుద్ధమని కోర్టువారు అభిప్రాయపడిరి.

సంస్థానముల అనమ్మతి

డిసెంబరు 7 తేదీనుండి చిన్న సంస్థానములను పెద్దసంస్థానములతో కలుపు ఉత్తరువును నిరాకరించవలసిన తరగతి, వాల్లన తరగతి అధికారములు కల సంస్థానములు సమగ్రీకరణగా నిశ్చయించినవి. చిన్న సంస్థానములలంలించిన పైఖరివలన క్రొత్త సమస్యలు లత్పన్నమైనవి. విషమస్థితిని తొలగించుటకు ప్రభుత్వమువారు రేమిచేయుదురో చూడవలసియున్నది ప్రభుత్వమువారు శాసనపరిమితిని హెచ్చించకపోయినను, ఇతర సౌకర్యము లివ్వకపోయినను, ఈ సంస్థానములు రద్దయివారు, గుజరాత్ సంస్థానములలో లీయులకన్న బరోడా సంస్థానములో కలిగుట కెక్కువ సుముఖముగా నుండునని తెలియుచున్నది.

జే. సి. కుమరప్పగారికేసు

అపీలులో విడుదల

వాగపూరు, డిసెంబరు 7:— గ్రామోద్యోగపత్రిక 1942 డిసెంబరు సంచికలో "దొంగలుబడులు రాయి" అను శీర్షికతో ఒకవ్యాసం ప్రకటించిన నేరముపై శిక్షింపబడిన శ్రీ జే. సి. కుమరప్పగారు సదితరులు సెషన్సుకోర్టులో దాఖలుచేసిన అపీలునందు జడ్జి యీవాళ తీర్పు నొసగెను.

శ్రీ కుమరప్పగారికి దేశరక్షణ నిబంధనలు సెక్షను 38 (1) (సి) (ఇ) విధింపబడిన రెండు నేరాలకు చేరి రెండేండ్ల శిక్షను సెషన్సుజడ్జి రద్దుచేసెను. తతిమ మూడవ శిక్షను 9 నెలలకంటె వారలు యింతవరకు అనభవించినన్ని రోజులకు గ్రహించిరి.

వైద్యవిద్యావిధానం భవిష్యత్తు

బొంబాయి, డిశంబరు 7:— భారతదేశంలో భవిష్యత్తు వైద్యవిద్యావిధానంగూర్చి ఇండియాప్రభుత్వం నియమించిన యుద్ధానంతర పునర్నిర్మాణకమిటీ వైద్యవిద్య ఉపసంఘము ఢిల్లీలో యీ నెల 10, 11 తేదీలందు ఆలోచించునని యునైటెడుప్రెస్సుకు తెలుస్తున్నది.

డా॥ బి. సి. రాయి, డా॥ యు. యల్. నారాయణరావు, కల్నల్ బివాన్సు, ఇండియా ప్రభుత్వ మెడికలు సర్వీసుల వైద్యులు, డా॥ గ్రాంటు బెంగాలు ఆరోగ్యశాఖ వైద్యశిక్షణ కమిటీపథకము హాజరగుదురని ఎంచబడుచున్నది. డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు అధ్యక్షతన జరింపబడును.

మెడికలు వైద్యసిద్ధాంతులు సైనికసేవలో చేరేందుకు ఇండియా ప్రభుత్వం తెలిపిన క్రొత్త పథకములను ఆలోచించుటకు వైద్యసిద్ధాంతులు కూడా ఢిల్లీలో 9 వ తేదీని జరుగునని తెలుస్తున్నది.

కలకత్తాలో చావులు

కలకత్తా, డిసెంబరు 7:— కలకత్తా ఆసుపత్రులలో నిన్నటిరోజున 96 మంది నిరుపేదలు మేనలో చనిపోయారు. క్రొత్తగా 26 మంది చేరారు. అట్టివారు 44 మంది ఆరోజున ఆసుపత్రులు వదలివెళ్లారు.

ఏ. కే. ఫజులులహక్‌గారి ఆరోగ్యాభివృద్ధి

కలకత్తా, డిసెంబరు 7:— మాజీప్రధాని ఏ. కే. ఫజులులహక్ గారి ఆరోగ్యం అభివృద్ధి గాలమన్నట్లు యీ దినం హైకోర్టు వైద్యుల ప్రకటన తెలుపుచున్నది.

శావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టంపొగా త్రాగుటకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

నవయౌవనము

పర్యవసానికి ఎ. పి. యార్కతి శ్రేష్ఠమైన మందు. శేషస్వంతమైన పుంసత్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును సౌఖ్య జీవితముయొక్క ఆనందమును కలుగజేయును. వెల సీసా రు. 10/-
సుదర్శనం జంక్షన్ ఫార్మసీ, 184, వైనాబజారు, మద్రాసు
బెజవాడ:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, హార్బరోడ్డు.
కాకినాడ:-లక్ష్మీనారాయణ అండ్ కో.
రాజమండ్రి: తత్త్వదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:-రాంబే క్లీడింగు కంపని.



స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్.
(Reduced) వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 21 బేకర్ స్ట్రీట్, జి. టి. మదరాసు.

ప్రఖ్యాత వైద్యశాస్త్రుల వారి
క్షీరవర్ధని
తల్లిపాలనువృద్ధిచేయును అన్నిచోట్లదొరకును
ఆయుర్వేద నిలయము, బెజవాడ.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

ఆమె ఆరోగ్యమే మీ సౌఖ్యము!

మీ భార్యకు సమస్త స్త్రీ వ్యాధులను నివారించే ఉత్తమ ఆరోగ్య పోషక రసాయనం శాంతి అశోక యిచ్చి ఆమె ఆరోగ్యాన్ని కాపాడుచున్నారా? శాంతి అశోకలో దానిలోని రసాయన పదార్థములు తోడు అనేక శతాబ్దాలనుండి స్త్రీ వ్యాధులను బాగుపర్చడానికి ఉపయోగించబడుతూ వున్న దేశీయ ఓషధి అశోక చేరివున్నది

శాంతి అశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి
శాంతి కుటీరం
తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.
సోల్ ఏజెంట్లు:- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు
తణుకు.
SAK.8.TG

గుంటూరుజిల్లాలో ధాన్యం కొనుగోలు

బియ్యం సప్లయి చేయుటకు రైతులకు సౌకర్యం ఇవ్వబడుటలేదు

(మా విలేఖరులద్వారా)

నిడుబ్రోలు, డిసెంబరు 6:—

గుంటూరుజిల్లా నిడుబ్రోలు-ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషను అధ్యక్షులు గోగినేని లక్ష్మీనారాయణగారు క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఇటీవల గుంటూరుజిల్లాలో పలుచోట్ల రైతులధాన్యాన్ని డిఫెన్సరూల్సు క్రింద గ్రేయిన్ పర్చేసింగు ఆఫీసర్లు కమాండీరు చేసినారు. మార్కెటు రేటుకంటె కంట్రోలు రేటు రు 2-0-0 లు బస్తాకు తక్కువగా నుండుచున్నందున రైతులు నష్టపడుచున్నారు. మిల్లు యజమానులకు ధాన్యం తక్కువగా నున్నప్పుడు ఉద్యోగస్తులు వారికోరికప్రకారం గ్రామములకు వెళ్లి సరుకు కమాండీరుచేసి మిల్లులకు సప్లయి చేస్తున్నారు. యీ కమాండీరు విధానం-అటు రైతులకు-యిటు ప్రజాసామాన్యమునకు నష్టం కలుగజేస్తూ మిల్లుయజమానులు లాభములు గడించుటకు పరోక్షకారిగా యుండుచున్నది. బియ్యమునే రైతులు సప్లయిచేస్తామని చెప్పినప్పటికి రైతులకుగాను మిల్లుద్వారా బియ్యం సప్లయిచేయు పద్ధతిపాయమును ప్రభుత్వముగాని మిల్లు అధికారులుగాని చేయుటలేదు. యిందువలన బియ్యంగూడా రైతులు ప్రభుత్వమునకు యివ్వవచ్చునని ప్రభుత్వపు ఆర్డరువలన రైతాంగానికి ఏగ్రామము లాభము గల్గుటలేదనే చెప్పవలసియున్నది. మధ్యవర్తులు లాభాలు పొందుట వాటిని రైతులకు లభించేటట్టు చేయవలయునంటె కలెక్టరు డిఫెన్సరూల్సుక్రింద రైతులకు వారి సహకార సంస్థయగు మార్కెటింగు ఫెడరేషన్‌లకు మిల్లులద్వారా కష్టమను బియ్యంగా మార్చే పద్ధతిపాయము చేయుట ముఖ్య అవసరము, న్యాయము

కర్నూలుజిల్లా ఆహారకమిటీ సమావేశం

కర్నూలు, డిసెంబరు 5:—

గత ఆదివారం కర్నూలుజిల్లా ఆహారకమిటీయొక్క సమావేశము జిల్లాకలెక్టరు శ్రీ యం. శేషాద్రిగారి అధ్యక్షతనే జరిగెను.

జిల్లాలో ఉద్దులు, పెసలు ధాన్యములను మొక్కజొన్న పండించు విషయమై రైతులకు సలహా యివ్వవలెనని తహశీల్దార్లను కోరుటకు తీర్మానించిరి.

మదరాసు రివిన్యూబోర్డువారు ప్రస్తుతం జిల్లాకు పంపుచున్న 2800 టన్నుల బియ్యము కోటాను తగ్గించు విషయమై పంపిన సూచనగూర్చి చర్చ జరిగెను. మార్కాపురం తాలూకాలో సరిగా వానలు పడకపోవుటలు చెడినందునను, నంద్యాల మొదలగు ప్రాంతములలో రెండవ వానవల్ల పైరు దెబ్బతినందుచేతను యివ్వబడుచున్న బియ్యము కోటాను తగ్గించవద్దని తీర్మానించబడెను.

కనుమూరులో ఇళ్లసోదా

కనుమూరు, డిసెంబరు 6:—

5 వ తేదీ ఉదయం 9 గంటలకు బెజవాడ స్కూల్ యిన్‌స్పెక్టరుగారు టవున్ పోలీసుసిబ్బందితోను హామర్సు పోలీసుస్టేషనుకు సంబంధించిన కొందరితోను, జిల్లా స్పెషల్ బ్రాంచి ఆఫీసర్లతోను వచ్చి కనుమూరుగ్రామంలో కృష్ణాజిల్లా జాతీయయువజనసంఘ కార్యకర్తలైన కొల్లి రామకుమారవర్మగారు వుంటూవున్న కొల్లి రత్తయ్యగారి గృహమున్నూ, వర్మగారి పోదరులైన కొల్లిరామశేషయ్యగారి యిల్లున్నూ, రెండుగంటలవరకు సోదాచేసినారు సోదాచేసినప్పుడు వర్మగారాయింటి వద్ద లేరు. సిద్ధసారస్వత మేమియు దొరకలేదు.

తిరుపతిలో అడ్వైజరు అస్టిక్

తిరుపతి, డిసెంబరు 6:—

మొన్నటిదినము మదరాసు గవర్నర్ అడ్వైజరైన శ్రీ టి. ఆస్టిక్‌గారు తిరుపతికి వచ్చిరి.

చంద్రగిరి బోర్డు ఉన్నత పాఠశాల హాలులో శ్రీ ఆస్టిక్‌గారు దివాన్ బహదూర్ యం. రామకృష్ణారెడ్డిగారి ఛాయాచిత్రమును బహిర్గత మొనర్చిరి. సాయంత్రము శ్రీ టి. ఆస్టిక్‌గారు తిరుపతిలోజరిగిన జిల్లా పాఠశాలల పోటీ పందెములలో గెలుపొందిన వాళ్లకు బహుమతి పంచిపెట్టిరి.

ఈ దినము వారు తిరుమలకు వేసియుండు రోడ్డును చూచిరి. వారితోపాటు దేవస్థాన కమిషనర్ దివాన్ బహదూర్ బి. వి. శ్రీ హరిరావు నాయుడుగారు దేవస్థాన కమిటి అధ్యక్షులు రావుబహదూర్ వి. రఘుబాబు రెడ్డిగారు కూడ వెళ్లిరి.

నిన్నటిదినము టి. ఆస్టిక్‌గారు దేవస్థాన కళ్యాణమండపము పశుగృహమును చూచిరి. ఆసందర్భమున ఇట్టి సంస్థను స్థాపించిన దేవస్థానము వారిని కొనియాడుచూ ఇతర లోకల్‌బోర్డులు దీనిని అనుసరింపవలయునని సూచించిరి.

పెక్కులి తాలూకా గ్రామాలకు నష్టం

తక్షణమే బియ్యం దిగుమతి చేయవలెను

(మా విలేఖరులద్వారా)

శ్రీకాకుళం, డిసెంబరు 4 —

శ్రీకాకుళం టౌన్లోను రిఫ్యూజీ ఉపాధ్యక్షులు శ్రీ చట్టి చిన్నపూర్ణయ్యపంతులు సహాయక కార్యదర్శి బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రిగార్లు పెక్కలితాలూకాలో పర్యటనము చేసి అనేక గ్రామములలో గ్రామతుపాన నివారణసంఘములను ఏర్పాటు చేసినారు. తుపానువల్ల ఆ తాలూకాలలో గలిగిన పరిస్థితులనుగూర్చి వీరు యీ క్రిందివిధముగా వర్ణించారు.

పెక్కలితాలూకాలోనికోస్తా (పమద్రప్రాంతం) గ్రామములు చాల ఎక్కువగా నష్టపడినవి. అటువంటి గ్రామములు సుమారు 70 వరకు వుండును. ఆ గ్రామములే కాక తక్కిన గ్రామములకూడ తుపాను వల్ల ఎక్కువగ నష్టపడినవి. ఆ తాలూకాలో మొత్తం 865 గ్రామము లుండును. ఈ సంఖ్యలో కోస్తాగ్రామములైన 70 గ్రామములలో మామూలుగా ధాన్యమును పండించలేదు. అచ్చట వేసిన కాయగూరలు, మిరపకాయలు మొదలగునవి తుపానువల్ల పూర్తిగా నశించిపోయినవి. తక్కిన గ్రామములో, యీ సంవత్సరము వర్షములేనందువలన పుభాలే జరగడంలేదు. ఇట్టిగ్రామములు సుమారు 150 వరకు వున్నవి. కనుక వేసిన కొద్దిగ్రామములలో, తుపానువల్ల పంట పూర్తి నష్టమైపోయినది. తర్లజగిండాలీ ప్రాంతములో సుమారు 0-6-0 లు పంటకన్న ఎక్కువపంట పండదని మేము భావించుచున్నాము. ఈపరిస్థితులవల్ల పెక్కలితాలూకాలో బియ్యమునకు కరవు తప్పదని మేము భావించుచున్నాము.

కనుక ప్రభుత్వమున్నూ ప్రజాసంఘములున్నూ యిట్టి పరిస్థితులను ఎదుర్కొని ప్రజ తొమ్మదేవతకు ఆహుతి కాకుండ వందుటకు తగిన కార్యక్రమం వెంటనే ఆచరణలో పెట్టవలసియున్నది. బియ్యమును విరివిగా ఆ తాలూకాకు తరలించి దిగుమతి చేయకుండినచో పరిస్థితులు విషమించునని మేము భావించుచున్నాము.

దుంపలు ఆహారం

శ్రీకాకుళంటపుళలో బియ్యం డిపోలు 2 దినములు బియ్యం దొరకవందున పట్నములో చాలవరకు కూలిజాలి చేసుకునే పేద ప్రజ దుంపలను ఆహారముగా సైకొనిరి

ఏలూరులో బాలభట శిబిరము

ఏలూరు, డిసెంబరు 7. —

ఏలూరుప్రభుత్వ సెకండరీ ప్రెయినింగు స్కూలులో చదువుచున్న విద్యార్థులకు మిత్తమై మద్రాసు బాలభటసంఘ ఆర్గనైజింగు కమిషనరగు పి. ఎల్. నారాయణ, డి. ఎస్. రాజారావుగారలు ఏలూరులో ఉపాధ్యాయుల శిబిరము నొకదాని నడుపుచున్నారు. ప్రధానోపాధ్యాయుడగు శ్రీ ఏ. రామచంద్రమ్మంగారు శిబిరమును ప్రారంభించిరి. పశ్చిమగోదావరిజిల్లా కమిషనరగు పి. ఎల్. నారాయణరావుగారు ఈ శిబిరమునకు అధిపతిగా నున్నారు.

ఆంధ్రదేశ దేశీయ భీమాయోజంట్ల సంఘము

బెజవాడ, డిసెంబరు 6:—

పై సంఘసభ్యుల సాధారణ సమావేశము నిన్న దివ్యజ్ఞాన సమాజభవనంలో జరిగి యీ దినవరకు నూతన కార్యవర్గం గా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు:-శ్రీ యస్. కనకరాజుగారు

ఉపాధ్యక్షులు:-వక్కలంక సుబ్బారావుగారు (కాకినాడ) కార్యదర్శి:-యద్దనపూడి రామబ్రహ్మంగారు. సంఘ కార్యదర్శి:-బొమ్మకంటి రామానుజాచారిగారు. కోశాధికారి:-శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు. సభ్యులు:- యం. కృష్ణమూర్తి, గంగరాజు తుల్లికార్జునరావు, గారపాటి వెంకటేశ్వరరావుచౌదరి, తాడిమేటి కుటుంబశాస్త్రి, ద్వారంపూడి వెంకటరెడ్డిగార్లు.

రాజకీయ ఖైదీల విడుదల

గుడివాడ, డిసెంబరు 5:—

పోలుకొండ రైల్వేసబిడియరీ కేసులో శిక్ష నవభవించుచున్న సప్పా యల్లయ్య, పిన్నమనేని నాయుడమ్మయ్య, రాఘవయ్యగారలు అప్పీలులో బందరు సెషన్సు జడ్జిగారిచే నిర్దోషులని నిర్ణయింపబడుటచే ఆదివారం జైలునుండి విడుదలగాంచి యిప్పటికి వచ్చిరి.

కూ. గో. లోకలైజేషను

మదరాసు, డిసెంబరు 7:—

తూర్పుగోదావరి సెంట్రలు, తూర్పు డెల్టాలలో కలైజేషను స్కీమును ప్రభుత్వమువారు మంజూరుచేసిరి. నవంబరు 16 వ తేదీ గజిట్టులో ప్రకటింపబడిన స్కీము మేరకు కాగా, ఎక్కువ ఎకరములకు నీరు ఒసంగబడును.

కృష్ణాజిల్లా ఫుడ్ కౌన్సిల్

(మా విలేఖరుల వద్దనుండి)

బందరు, డిశంబరు 4: —

మద్రాస్ ప్రభుత్వంవారు పంటలపెక్కడ పండించుట, ఆహారసమస్య విషమించకుండా తగుజాగ్రతలు తీసికొనుట, అదనంగా ఉన్న ఆహారపదార్థాలను కొరతప్రాంతాలకు పంపు ఏర్పాట్లుచేయుట మున్నగు విషయాలలో రాష్ట్రీయ ఫుడ్ కౌన్సిలుకు సలహాసంఘంగా పనిచేయుటకుగాను కృష్ణాజిల్లా ఫుడ్ కౌన్సిలు ఏర్పాటుచేశారు. యీ కౌన్సిలుకు శ్రీ కలెక్టరుగారి అధ్యక్షులుగా ఉంటారు. ఈక్రిందివారు అధికారేతరసభ్యులు.

1 జనాబ్ మహబూబ్ అలీబేగ్‌గారు, యం. యల్. ఏ. 2. సి. రాజగోపాలాచారిగారు, బి. ఏ. బి. యల్. 3. అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు, 4 కె. వి. రమణయ్యనాయుడుగారు, 5. కొట్రగడ్డ రాజగోపాలరావుగారు, 6. వల్లభనేని బాలయ్యచౌదరిగారు, 7. తటవర్తి జాగయ్యగారు, 8 కంకంటేని వెంకటసుబ్బయ్యగారు, 9. కల్లూరి సుబ్బారావుగారు, బి. ఏ. బి. యల్. 10. గూడవల్లి లక్ష్మీరాయడుగారు, 11. చిరుమామిళ్ల విజయపార్థసారథిగారు, 12. మద్దాలి తిరుమలరావుగారు, 13. కె. సుబ్బరాజుగారు, 14. పి. వి. రంగారావుగారు.

అధికారేతరసభ్యులుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లావ్యవసాయశాఖాధికారి, గ్రేయిన్ పర్చేసింగ్ ఆఫీసరూ, కో ఆపరేటివ్ కిర్యూటీ రిజిస్ట్రారూ ఉంటారు.

బరంపురంలో మలేరియావల్లా, క్షామంవల్లా మరణాలు

బరంపురం, డిసెంబరు 6: —

బరంపురం మ్యూనిసిపల్ రికార్డుల ననుసరించి 1942 తో పోల్చిచూస్తే యీ 1943 వ సంవత్సరం ఆయా నెలలలో మలేరియా వల్లను, తిండికిలేకపోవడంవల్లను ఎంతమంది చనిపోయారో, అసలు వీరుల చనిపోతే న్యుమోనిసిపాలిటీవారు రెంతమంది శ్మశానానికి తీసుకొనిపోయారో యీ క్రింద పదవారించిన అంకెలవల్ల తెలుస్తోంది.

నెల	మలేరియా	క్షుద్బాధ	దరిద్రులు
	1943-42	1943-42	1942-42
ఆగస్టు	63 - 5	— —	22 - 15
సెప్టెంబరు	61 - 4	5 —	82 - [illegible]
అక్టోబరు	102 - 5	35 —	41 - [illegible]
నవంబరు 20 వరకు	46 - 2	32 —	50 - 8

రాజమహేంద్రవరంలో గొప్ప ఇంట వివాహం

రాజమహేంద్రవరం, డిశంబరు 6:

శ్రీ వరహారిశెట్టి వెంకటరత్నం నాయుడుగారి కుమార్తె శ్రీమతి విశేషానందదేవి బి. ఏ. గారికిని, శ్రీ ఆద్దేపల్లి నాగేశ్వరరావుగారికిని, శ్రీ ఆద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి కుమార్తె శ్రీమతి సీతుంతరిదేవి ఎం. ఏ. గారికిని శ్రీ శ్రీ సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారి రెండవకుమారుడు శ్రీ కె. రాజగోపాలస్వామిగారికిని నేటి ఉదయము నాళేశువారి సత్రములో వివాహములు జరిగెను.

రాజమండ్రిలో ఇండియను బ్యాంకు బ్రాంచి

రాజమండ్రి, డిశంబరు 6: —

ఇండియన్ బ్యాంకు రాజమహేంద్రవరము బ్రాంచియొక్క ప్రారంభోత్సవము నేటి ఉదయము 11 గంటలకు మునిసిపల్ ఛేర్‌మెన్ రావుసాహెబు సి. ఏ. రెడ్డిగారిచే జరుపబడినది.

మదరాసు రేడియో

(9-12-1943 గురువారం)

(వి. యు. యం. 211 మీ.) ఉ. 7-40 రికార్డులు. 8-30నుండి 9-0 వి. సీతురామయ్య (ఫిడేలు)

మ. 1-0 బి. కే. రంగాచారి. 1-40 రికార్డులు. 2-10 వి. సీతురామయ్య (ఫిడేలు) 2-30 యస్. వి. యస్. నారాయణన్. 3-0 నుండి 3-30 రికార్డులు.

సాయం. 4-30 బి. కే. రంగాచారి. 5-0 రికార్డులు. 5-30 టి. జి. కమలాదేవి. 6-0 రికార్డులు. 6-45 టి. జి. కమలాదేవి. 7-0 టి. హనుమన్. 7-45 తమిళప్రసంగం 8-0 గోష్టిగానం. 8-30 లయచిత్రం. 8-45 తమిళనాటిక. 9-45 ఆంగ్లమున ప్రసంగం. 10-0 నుండి 10-30 టి. పకుర్ హనీఫ్.

(87-34 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(48,78 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(60.98 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 తెలుగులో యుద్ధవిమర్శ. 7-10 తెలుగులో గ్రామీయులకై ప్రసారం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె. 9-15 నుండి 9-30 సంగీతం. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

ఇది ఔషధము కాదు
దేవతల అమృతము.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.
కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్, డెల్హీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించిగాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాకూర్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించిరి. ఒక మహిళగొల్లవాడు క్వల్లాలి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పారబాటున ఒకసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మతో చెప్పెనట. శర్మజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన పేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే పస్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, అకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిబార, రొమ్ముపడిశము, కిడర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రమరగైరాలున్నూ, స్త్రీల బ్యాక్టీరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. జి. యస్. యి., నూతరిం పెండెంటు, పెరియార్ డాంజాన్ విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని తొలకము 12 పౌలింపెన్సెనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. వత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, భాబుకు, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్నయొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీ యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్‌గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాశ్చిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుసీమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాశింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మాపేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరు కాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తులా స్వచ్ఛమైన ఉక్కుపాడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాభి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం పారదాశవరికి, 1½ మాష భీమసేం కర్పూరముతో కల్పి నూరి మరల పైపలెన పుటము వేయవలెను. మూడవసారి ఒకతులము శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మూడుచేర్చి నూరి నాల్గవసారి ఒక తులా స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర భీమసేని, మూడుచేర్చి పుటము వేయవలెను. మరల పై నాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, పరిశిరి "ఇంద్రజాలము" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రజాలము" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒక కుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసిఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవించవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-8 పోస్టు బిళ్లలుపంపుదు. 80 పౌలాడులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 పిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)
H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi.
3. Mr. C. J. Madappatta, Roman Catholic Church, Pappenssisseri, (P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పోలిన బురద నకిలీ మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

మీ కేశములను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది... అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యింతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

అంతేపని చేస్తుంది... మరపునకురాదు... దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలెనే మనోహరంగా వుంటుంది. ఉచితంగా శాంపిలుకరకు 0-0-9 స్టాంపులు పంపుకొనుడు. ప్రతిచోట అమ్మబడును. సోల్ యేజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2. No B

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, డిసెంబరు 8: —

(531 పా॥ బా॥ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మెక్సికోపప్పు ఆఫీసురకం
" " 74-14-0 75-6-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-8 చెక్కురకం 162-0-0

ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax) Rs. 165-0-0 167-0-0

టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-8 18-6 9

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం స్టాకు లేదు

పత్తి

కొన్నూరు 45-15-3 47-1-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 8 — 1-0 గం.

పవరను 1-8 (టోకు ధర) 52-0-0
పవరను 1-8 (చిల్లర ధర) 52-2-0
పెట్లా బంగారు (తులం) 75 10-0
గోల్డు మూసా తు 1-8 74 8-0
సీమ వెండి తులము 100-8 (కిడి) 128 4-0
వెండి తులం 1-8 1-4-0



మూలమున్నూ మర్మమున్నూ మళ్లీ సంగీతం పాడుతున్నవి

వంటసమస్యలన్నీ తీర్చటానికి..... వచ్చినది

కామధేను
వనస్పతి

సరి అయిన ఉడుకు రాపడానికి తగిన వేడి నిష్పగల లక్షణాలు కలిగి, మెత్తనైన వంట సాధనం ఇప్పటికి లభించింది. కామధేనులో వాసనలేదు—ఆహార పదార్థాల సహజమయిన వాసనను కాపాడుతుంది. శ్రేష్ఠమయిన నెయ్యిలాగ పూసుకట్టుతుంది, నీరిరిండా తైలమిస్తున్నవి. ఇది బాగా శుభ్రమయినది, దేశితో తాకబడదు. 4 గ్యాలనులు, 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో సీలుచేయబడి అమ్మబడుతుంది. కామధేను పాడుపు పూడా-నేయికన్నా వెన్నకన్నా చౌక, అయినా, వాటి అంత సంపదీ.

తయారుచేయువారు:
మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 1 TG

హిందూపురము

డిసెంబరు 6:— నిన్నటిరోజు స్థానిక లోనుబ్యాంకు భవనమున హిందూపురం శ్రీ సత్యసాయినమందిర యూజమాన్యమున శ్రీ సంగీత విద్వాన్ కె. సి. వెంకటాచల మయ్యగారిని సన్మానించుటకు నొక "గాయక సన్మానసభ" జరిగెను.

సభకు హిందూపురం మునిసిపలు కమీషనరు జనాబ్ మహమ్మదుబషీరు అహమ్మదు సాహెబుగారు అధ్యక్షత వహించిరి.

హిందూమహాసభ

శ్రీ వి. డి. సవర్కరుగారు అధ్యక్షులు

అమృతసరు, డిసెంబరు 7:—

శ్రీ వి. డి. సవర్కరుగారిని అఖిలభారత హిందూమహాసభ రజతోత్సవ సమావేశానికి అధ్యక్షునిగా 16-6 ఓట్లతో ఎన్నుకొనబడిరి. డా॥ శ్యామప్రసాదముకర్జీగారికి 6 ఓట్లు లభించెను. ఈ మహాసభ అమృతసరులో డిశంబరు 26, 27 తేదీలందు జరుగును.

అభినందనములు

మహమ్మదీయులందరికి పరమ పవిత్రమైన యీ బక్రీద్ దినమున మా అభినందనములను అందజేయుచున్నాము.

ఇతరదేశపు వారు మాపట్ల ఆదరణకు కృతజ్ఞతను చెల్లించుచు రాబోవు దినములలో వారికి యింకను విశేషముగా సేవచేయగలమని ఆశించుచున్నాము.

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్.
(గవర్నమెంటు సంస్థ)

K. S. I.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

అమ్మకానికి సిద్ధం

పొగాకు థర్మా మీటర్లు

అమెరికాలో తయారుకాబడిన మైరు కంపెనీవారి నాణ్యమైన థర్మామీటర్లు వర్తకులకు టోకుధరలకు యివ్వబడును. వివరములకు వ్రాయుడు.

THE ANDHRA SCIENTIFIC CO., LTD. MASULIPATAM.
And also 4. BLACKERS ROAD, MADRAS.



ఏ గంటలో నైనాసరే! 10 నిముషములలో

సారిడాన్

అన్ని నొప్పులను నివ్వారించును

రూ 100 లు

గ్యారంటీ బహుమతులు

రూ 50 లు రైటు ఆన్సర్లకు
రూ 30 లు ఒకతప్పు ,,
రూ 20 లు రెండుతప్పుల ,,
నీలగిరి టీ మెరిట్ బహుమతులు

ప్రకటన పూర్తిగా ఒకసారి చదవండి!
మీరూ, మీ మిత్రులు పోటీచేసి గెలవండి!

ముగింపు తేదీ 25-12-43

అర్ధరూపాయికి 2 కూపనులు
రూపాయికి 5 కూపనులు పంపవచ్చు

దీని కీసాల్యూషన్ నీలగిరి డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ బ్యాంకి (లిమిటెడ్)లో డిపాజిట్ చేసితిమి—బహుమతుల మొత్తము రూ 100 లు కాకినాడ 'వర్తకి' పత్రిక ఆఫీసులో డిపాజిట్ చేయబడి ఉన్నది.

★ ప్రైజులిస్టు మీ పూర్తి ఎడ్రసులతో ప్రకటింపబడును. ★

ఇంత నమ్మకమైన పరిపంస్థ యింతవరకు పుట్టియుండలేదు. పోటీ బాగులు యిచ్చే ప్రోత్సాహమును బట్టి త్వరలో బహుమతుల మొత్తము ఎక్కువ చేస్తాము. మాకు రాబడి తగ్గినచో మీకు యిచ్చుటకు నిర్ణయించిన బహుమతుల మొత్తము మార్చబడదు ఒక్కటే యెన్ని బహుమతులైనచో పొందవచ్చు. ఒకవేళ రైటు ఆన్సరు రానియెడల క్రమముగా మిగిలినవారికే ఆయా బహుమతులు పంచి యివ్వబడును.

మనోహరీ కాంపిటిషన్ నెం. 1.

పూర్తిచేయవలసిన కూపను			ఆధారములూ — ఉపయోగించుకోవలసిన కొన్ని పదములూ.
1		ము	డు	ఈయన పేరు వినని ఆంధ్రులుండరు. (రాముడు, సోముడు, భీముడు)
2		లి	మి	దీనితో అనేక ఘనకార్యములు సాధించవచ్చు. (కలిమి, చెలిమి, బలిమి)
3		ర	ము	ఇది చేయుటలోకూడ నేర్పు అవసరము. (సేరము, క్షేరము, చేరము)
4		ం	దు	దీని అవసరము మనకు ఉండకపోదు. (విందు, మందు, పొందు)
5		టి	లు	పిల్లలకు యెక్కువ యిష్టమైనవి. (ఆటలు, మాటలు, పాటలు)

పూర్తి యవలసిన కూపనుతోపాటు ఆధారములూ-ఆ ఆధారముల క్రింద మీ ఉపయోగం నిమిత్తము కొన్ని పదములూ మే మే యిచ్చితిమి. మేము యిచ్చిన పదములలో ఉన్న 5 పదములు తప్పక కీసాల్యూషన్‌లో ఉండును. ఎన్ని కూపనులైననూ చక్కగా వ్రాసి పంపవలెను. ప్రైజులిస్టుకొరకు ప్రతి పోటీదారునూ రు0-1-3 కానీబిళ్లలు పంపాలి! దీని ఫలితములు 5-1-44 వర్తకిపత్రికలో ప్రకటింపబడును. రుసుము మనియార్డరుద్వారా పంపాలి!

మేనేజరు:— మనోహరీ కాంపిటీషన్స్, కాకినాడ.

డిటెన్యూలతో ఇంటర్వ్యూలు

దుస్సహమైన నిబంధనలు

వెయ్యూరు, డిసెంబరు 5:—

మద్రాసు ఎసెంబ్లీసభ్యులు శ్రీ దువ్వూరు రామలింగారెడ్డిగారికి వ్రాయుచున్నారు:

మద్రాసు ప్రభుత్వమువారు, కొంతకాలమునకు పూర్వమే, డిటెన్యూలను, ఏయే తరగతులకు చేరిన బంధువులు చూడవచ్చును అను విషయము కనుగొని యొక జాబితాను ప్రచురించిరి నెలకు ఒక పర్యాయమే చూచే అవకాశం యిచ్చిరి. అయితే ఇటీవలితో తృప్తిపొందక, భరింపరాని నిదియు, అవమానకరమగునట్టియు నిబంధనలను అమలుపరుచుచున్నారు. చూడవచ్చు బంధువులున్న డిటెన్యూకు మధ్య గట్టకటాలుండును. వారిరువురి ఉద్యోగస్థుని సమక్షమున సంభాషణ జరుపవలయును. దీనికి మించిన అవమానకరమగు విషయము వేరుండునా?

వాల్దన తారీఖున శనివారమునాడు నా బంధువుని—డిటెన్యూగా నున్నవాని — తంజావూరిలో చూచుటకు వెళ్లియుంటిని. కాని అచ్చటనున్న కఠిన నిబంధనలు నాకు తెలియవు. ఆనిబంధనలతో చూచుటకు రానని నాబంధువు బదులు వ్రాసి పంపెను. అదేదిగ డిటెన్యూలందరును కూడ అవమానకరమైన యింటర్వ్యూకు ఇయ్యకొనకూడదని తీర్మానించినట్లు యూహింప అవకాశములున్నవి బ్రిటిషువారు 'ఫాసిస్టులను బిరుదములను వహించియుండు మోసలీ దంపతులను ఎట్టిమరతు లేకయే వదలి, ఉత్కృష్టమైన కార్యములను ప్రజాబాహుళ్యము కొరకై చేయ ఉద్దేశించియుండ, మన దేశమునందుండు న్యాయులను అవమానించి కోపముతో చీకటి గదులందుంచి కష్టముల పాలుచేయుచు మాడ మాడ ఎట్టి వానికి ఆశ్చర్యము కలుగజేయక పోదు.

సామాన్య జనాభిప్రాయము ఈ విషయమందు చాలా నొచ్చియున్నది. గవర్నమెంటువారు అవినీతిగనుండు నిబంధనలను వెంటనే తొలగించవలయును. తెరలు పుంచకూడదు. 'ఏ' క్లాసు ఖైదీలకు నొసంగు ఇంటర్వ్యూ పరుపాయములను వారము కొకపర్యాయమైన కలుగచేయవలయును. మొదటి రెండవతరగతులకుగల భేదములను తొలగించవలయును. ఈ భేదములన్నియు అవినీతిగా నేర్పడినవే!

రోజుకు 4 వేల టన్నులు

బెంగాలులోనికి ఆహార ధాన్యముల దిగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 7:—

ఖండాంతరములనుండి దిగుమతిరైయిన పరుపతో సహా, నవంబరు మాసమున 1 లక్ష 20 వేల టన్నుల ఆహారధాన్యములు కలకత్తాకు సరఫరా చేయబడినవని ఆహారశాఖకు రాయిన వార్తలవల్ల తెలియుచున్నది అనగా సగటున రోజుకు 4 వేల టన్నుల ఆహారధాన్యములు సరఫరా చేయబడెను.

టెహరాను సంభాషణలు భగ్నపరచు యత్నం

లండన్, డిసెంబరు 7:—

టెహరాను సంభాషణలను ఏదో రీతిని కొంత కలచివేయ ఉద్దేశ్యంతో అచ్చటి తెగల వారిలో అల్లరులు పురికొల్పుటకై జర్మను ఏజెంట్లు పర్షియాలో దింపబడినని కైరోనుండి డెయిలీమెయిలు ప్రత్యేకవిలేఖరి దెలిపెను. అధికారులు వారిని చాలావరకు అందరిని పట్టుకొని తగుచర్య తీసుకొన్నారు. కొంతమంది మాత్రం యింకా స్వేచ్ఛలోనున్నారు. కాబట్టి పర్షియాయంతటను కడుజాగ్రత్త వర్యలు గైకొనుటకు ఉత్తరువు గావింపబడెను.

సంధికై జర్మను పారిశ్రామికుల ప్రయత్నం

పదభ్రష్టులైన సైనికోద్యోగుల సహకారం

జ్యూరిక్, డిసెంబరు 7:—

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇటుల వ్రాయుచున్నాడు:— పదభ్రష్టులైన కొందరు జర్మను సైనికోద్యోగులు ప్రముఖజర్మను పారిశ్రామికవేత్తల సంప్రదింపుతో సంధికోసం ప్రయత్నిస్తున్నారని రూఢియైన వార్త తెలుపుచున్నది. యుద్ధవిరామానికి మిత్రరాజ్యాలు ఏమరతులుకోరు కాలో నని తెలుసుకుందామని సైనికోద్యోగులు కదపిమాడ్డామని ప్రయత్నించారట. ఇప్పుడు వారెవరూ అధికారంలో లేరు ఈ విషయంలో పారిశ్రామిక వేత్తలు చాలా తీవ్రంగా కృషిచేస్తున్నారట. వీరికృషిని, పలుకుబడిని త్రోసివేయరాదనుకుంటున్నారు.

ఐచ్ఛిక మద్యపాన నిషేధం

అనంతపురం తాలూకాలో రెండుగ్రామాల ఆదర్శం

అనంతపురం, డిశంబరు 5:—

అనంతపూరుతాలూకాలో తిరమల, ఎలూరు అను రెండు చిన్నగ్రామములకలవు. తిరమల జనసంఖ్య 2,100 ఎలూరు జనసంఖ్య 1,400 ఈ రెండుగ్రామములు ఐచ్ఛికముగా మద్యపాననిషేధము నవలంబించినవి. త్రాగుడువల్ల కలుగు అనర్థములను గ్రహించి, ఈ దురలవాటును మానుటకు ఈ రెండుగ్రామముల ప్రజలు 1920 సం॥లో తీర్మానించుకొనియుండిరి. కల్లంగడలను పాడుటకు ప్రభుత్వమువారు 1920, 1925 సం॥ మధ్యచేసిన ప్రయత్నము లన్నియు నిరర్థక మయ్యెను. పాటపాడుట కెవ్వరు రాకపోయిరి. ఇతరగ్రామముల ప్రజలు తిండికై అవస్థపడుచుండగా ఈ గ్రామప్రజలు అన్నరక్షణకు లోటులేకుండ సుఖముగా నున్నారు.

ఈ గ్రామములలో మద్యపాన నిషేధమువల్ల మంచిఫలితములు కలుగుటచే, తాలూకాయందలి 30 గ్రామములకు మద్యపాననిషేధమును విస్తరింపవలెనని కెంపరెన్సు కమిటీవారు సూచించిరి. ఈసూచనను ప్రభుత్వమువా రామోదించినను అమలుపరచలేదు. ఈ రెండుగ్రామములు యితరగ్రామములకు మార్గదర్శకము గావుండగలవు.

మదరాసు కార్పొరేషను

(1 వ పేజి తరువాయి)

మంత్రివర్గమును నియమించి యుండినచో మద్యనిషేధ సమస్యనే గాక యితరసమస్యలన్ని గూడ పరిష్కరింపబడగలవని హామీదుఖానుగారు తెలిపిరి.

టి. చెంగల్వరాయనుగారు, మద్యనిషేధంగల జిల్లులిల్లాలలో ప్రభుత్వం వారు దొంగసారాయి తయారుచేయు కేసులను కొన్నింటిని కనిపెట్టిరేగాని, దాని త్రాగువారు లేరనిరి. ఆ సారాయి ప్రభుత్వవారు భుక్తపరచుకొనిరనిరి. సాంఘిక శాసనములు చేయునపుడు యితర పార్టీలతో ముందుగ సంప్రదింప నవసరంలేదనియు చెడ్డను నిరసించుటకు ఒకరు పిలవక్కర లేదనియు, కాంగ్రెసు మంత్రివర్గము అధికసంఖ్య వోట్లతో ఎన్నుకొనబడినందున, ప్రజాభిమతిని బడసిందేనియు, కాదనుట పేపబబినియు చెప్పిరి.

దామోదరం నాయుడుగారు కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళికయందు మద్యనిషేధం చేర్చింది కనుక యీ విషయం రాజకీయమే నగుననియు, తీర్మానంలో మోసంగలదు కావున తాను ఆక్షేపిస్తున్నాననియు చెప్పిరి.

మోస మనుపదము నుపయోగించుట క్రమ విరుద్ధమని కొందరు సభ్యులనిరి. వ్యక్తి నుద్దేశించి అన్నపుడు తప్పేగాని, యితరక్రమ ఉపయోగించినచో తప్పుకాదని మేయరు నిర్ణయించెను.

ఎన్నికలలో చెప్పినప్రకారం చేయుట మోస మెట్లగునని డా॥ యం. కృష్ణరావుగారు ప్రశ్నించిరి.

రాజగోపాలాచారిగారు, యూరోపియనుల కిష్టము లేదను కారణమున మదరాసులో మద్యనిషేధం అమలు జరుగకుండ, సేలంలో అమలు జరుపుటయే వంచనగా ఎంచవచ్చుననియు, ప్రభుత్వోద్యోగి కిన్నునుగారు కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా నిచ్చిన ఒక ఏడాదికల్లా మద్యనిషేధచట్టం విఫలమయిందని వ్రాసిరనియు, అంతకుముందు చాల జయప్రదంగా నుందని వ్రాసిరనియు చెప్పిరి.

మొదటి రిపోర్టు రాజగోపాలాచారి వ్రాయగా దీక్షిన్ను సంతకం పెట్టెనని హామీదుఖానుగా రనిరి. పలువురామాటలకు ఆక్షేపించిరి.

ప్రస్తుత తీర్మానము కేవలం రాజకీయాధికారం సంపాదించుటకు ఉద్దేశింపబడినదే యని దామోదరంనాయుడుగారు చెప్పి ముగించిన పిమ్మట, పి. ఎస్. భాస్యంగారు చర్చకు బదులు చెప్పుచు, కల్లులో ఆహారపు విలువ ఉండుట నిజమే అయినచో ప్రభుత్వంవారు వైద్యానికిచ్చింపవలెనని సూచించిరి.

ఈ తీర్మానము వోటునకు పెట్టగా పలువురు చేతులెత్తినందున అధికసంఖ్యాకులచే ఆమోదింపబడినట్లు ప్రకటించబడెను.

సభ రెండుగంటలసేపు జరిగెను. తర్వాత సాధారణసభ జరుపుటకు తగినసంఖ్య లేనందున జరుగలేదు.

శ్రీ॥ డాక్టరు కారుమూరి వీరభద్ర స్వామిగారు

రాజమహేంద్రవరము, డిశంబరు 5:—

డాక్టరు కారుమూరి వీరభద్రస్వామిగారు నేటి వుదయము హఠాత్తుగా గుండె ఆగిపోవుటవలన చనిపోయిరి. చనిపోవునప్పటికి వీరి వయసు, 60 సంవత్సరములు. 1914 పరోపా సంగ్రామములో వి. ఎం. ఎస్. ఆఫీసరుగా ఈజిప్టులో పనిచేసిరి వీరు కొన్ని సంవత్సరములు లండనులో ప్రాక్టీసు చేసిరి వారి పెద్దకుమారుడు డాక్టరు కారుమూరి చరణజీవి స్వామిగారు, గుంటూరుజిల్లాలో అసిస్టెంటు సర్జనుగా పనిచేయుచున్నారు.

జ్ఞమెంకా పోరాటం

ఆఖరుదశ

రష్యన్ల విజృంభణ

మాస్కో, డిశంబరు 7: —

జ్ఞమెంకాకు పుత్రరమున జర్మను రక్షణశ్రేణిని రష్యనేనలు భగ్నపరచినవి క్రిమెంచెగ్గుకు నైరృతిగ రష్యనేన తీవ్ర విజృంభణయు, అలెగ్జాండ్రియా పట్టుకొనుటయు, క్రిమెంచెగ్గు ప్రత్యేకించుబడుటయు, జర్మను శ్రేణుల సప్లయిమార్గములు చాలా పెద్దదెబ్బ తగిలినట్లయినది. చర్కాసీకి తూర్పునను పశ్చిమమునను జర్మనులక్షితి తీసికట్టయినది. ఇచ్చటికి రష్యన్లు 85 మైళ్ళ దూరమునకేయున్నారు. క్రిమెంచెగ్గును నైరృతిగ ముందుటాంకులు, తరువాత కాలబలము వెంటనంటిపోవుచు తమ తొలి విజయములు బలపరచుకొనుచున్నది.

మాస్కో రేడియో మంగళవారం రాత్రి ఇట్లు చెప్పెను:—

రోస్టవ్‌పితి ఆధ్వాన్నముగ నున్నను, శత్రువులకు విపరీత నష్టమును కలిగించుచూ క్రిమెంచెగ్గును నైరృతిగ సోవియట్ సేనలు విజృంభించుచున్నవి గోమెల్‌కు వాయవ్యముగ రష్యను సేన గ్రామములైని గ్రామమును ఆక్రమించుచు రోగచేవ్ వైపుకు పురోగమించుచున్నది.

జర్మను రేడియో ఇట్లు చెప్పినది:—

నైట్ రష్యాలోని మధ్యరంగమున మోలెంస్కు ఓర్షామార్గమున జర్మను ముఖ్య రక్షణశ్రేణిని రష్యనేనలు భగ్నపరచినవి. చెర్కాసీ జ్ఞమెంకాలమధ్య రష్యను ప్రవేశించి జ్ఞమెంకా జంక్షనుకు రెండవవైపులో రహదారులభేదించిరి. ఆ పట్టణమును రష్యనుసేనలు వాయవ్యదిశనుండి వాల్లుమైళ్ళదూరమునను తూర్పున మాడువైళ్ళ నుండియునిలిచి కొట్టుచున్నవి. టాస్మిన్ నదిపై చిర్గిన్‌ను రక్షించుచున్న ఒక భేదమును రష్యనులు పట్టుకొనిరి. గొరిల్లాలు బాగా పనిచేయుచున్నారు.

జర్మను పైదీలు శీతమునకు సరిగా సంసిద్ధులుగా లేదు. జ్ఞమెంకాకు పోరాటం ఆఖరుదశలోకి వచ్చింది. రష్యనుసేన పట్టణముపై పూర్తిగ విజృంభించినది.

కీవువైరృతిరంగంలో ఒకవారంగ జాప్యంవహించిన జర్మను సేన తిరిగి నూత్న తేజంతో విజృంభించటంవల్ల తీవ్రమైన టాంకు యుద్ధములు జరుగుచున్నవి.

జర్మను అనష్టం

మాస్కో, డిసెంబరు 8:—

సోవియట్ ప్రకటన ఇటుల తెలుపుచున్నది. క్రిమెంచెగ్ రంగమున గొలాస్కోవ్కా అనే ప్రాంతాన్ని నిన్న రష్యా సేనలు పట్టుకొన్నవి జర్మనులు టాంకులతో కొత్త కాల్బలమును చర్మయాకోవ్ రంగాన రష్యను స్థావరములపైకి పంపిరి. ఒకప్రాంతమున శత్రువత్తిడివల్ల మన సేనలు కొన్ని జనావాసముల వదలివేయవలసి వచ్చెను. కర్చ్ ద్వీపకల్పముపై 22 జర్మను విమానములు నష్టపోయినవి. నల్లసముద్రంలో మూడు శత్రునావలు ముంచబడినవి.

జ్ఞమెంకాకు పదిమైళ్లదూరమునున్న పాంటయాప్ కాలైల్వేజంక్షను రష్యనుల వశమైనది. రష్యనులవశమైన కొరొస్టోవ్ కొగూడా అటు 10 మైళ్లదూరమున నున్నది

జర్మన్లు కీవురంగంనుంచి తప్పకోవచ్చు

జనరల్ మాక్సిమ్ కీవ్‌ను దూసుకుపోవలేకను యత్నములో కొత్తటాంకుదళమును దెచ్చినాడు. జ్ఞమెంకాకు ఏర్పడిన పెద్ద ముప్పుతో దాడి నీపరువంపులోని క్రివాయరాగ్ మొరలు నికోపోల్‌వరకు వున్న జర్మను సేనకు ముప్పుతెచ్చిపెట్టినది. అందువల్ల కీవ్‌రంగమునుంచి జర్మనులు తమసేనలను మళ్లించవచ్చును.

ఇండోచైనా విముక్తి తప్పదు

అల్జియర్స్, డిసెంబరు 7:—

ఇండోచైనా స్వాతంత్ర్యమును తప్పక జరుగగలదనియు అక్కడి రాజకీయ ఆర్థిక సంస్కరణలు అమలులో నాగలదనియు, ఫ్రెంచి జాతీయవిముక్తి కమిటీలో కొలనీల కమిషనరు యం. రేనే పైవెక్ గారీవారి వాగ్దానం చేసిరి.

ఇండోచైనాకు ఒక కొత్త రాజకీయ ప్రతిపత్తి నొసగుటకు ఫ్రాన్సు ఉద్దేశించియున్నదని కూడా వారు నుడివిరి.

జనరల్ స్మట్స్ కెయిరో రాక

కెయిరో, డిసెంబరు 7:—

జనరల్ స్మట్స్ నిన్న కెయిరో వచ్చాడు.

పెరోలుపై విడుదల

బళ్లారి, డిసెంబరు 7:—

నవభారత పత్రికా సంపాదకులును బళ్లారి జనసేవక సంఘ కార్యదర్శియు అగు శ్రీ టి. బి. కేశవరావుగారు తంజావూరు జైలునుండి ఒక నెలదినముల పెరోలుపై విడుదలచేయబడిరి. హోసపేట వాస్తవ్యులు హెచ్. సిద్దప్పగారు కూడ ఒకనెల పెరోలుపై విడుదలచేయబడిరి.

కార్మిక జీవిత వ్యయం

మదరాసు నగరంలో కార్మిక జీవిత వ్యయం సూచన సంఖ్య డిశంబరు 4 తో అంతమయ్యే వారమునందు 185 గలదు. అంతకుముందువారం అంతే గలదు.

బుద్ధిమంతుని పద్ధతి



ఒక పరిశ్రమకు, యంత్రాలు ఎంత అవసరమో, కావలసిన ఉపకరణాలుతోనే బుద్ధిమంతుడయిన డైరక్టరుకూడా అంతే అవసరం. తోలు, లోహం, కొయ్య పరిశ్రమలలో తయారయిన అన్ని వస్తువులకూ ఆలాగున్నవారి శ్రేష్ఠమయిన పూత చిత్రిక సాధనాలను ఉపయోగించినట్లయితే మెరుగు ఎక్కువగా కనిపించును.

ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరీ
అజాక్సైట్ పేపరు
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
టేపులు
వగైరా., వగైరా.

అజాక్స్

ప్రాడక్ట్స్ లిమిటెడ్
106, ఆర్మీనియన్ స్ట్రీట్
మద్రాసు.

మేనేజింగు యేజంట్లు:
మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మార్షల్ సన్స్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు

A.S.—K. 10



సరియగు మార్గముగా పండ్లను తోముకొనుటకు యేమీ ఖర్చు లేదు!

పండ్లు తోముకొనుటకు సరియగు మార్గము.

కూడదు: పండ్ల సందులలో యుండు మలిన పదార్థమును దాగుగా శుభ్రముచేయని యెడల ప్రమాదకరము కాదు. ఈ పదార్థము అపాయమైన క్రిములను వ్యాపింప చేయును.

మంచిది: అందమైన పెట్టెలో యుండు క్రిమి నాశన గిబ్స్ టెంటిఫ్రిస్ పరిశుభ్రమైనది. అది క్రిములపలన గలుగు అపాయము నుండి కాపాడి పండ్లను తెల్లగాను దోషిని ఆరోగ్యవంతముగాను చేయును.

500 సార్లు పండ్లు తోముటకు తగిన గిబ్స్ టెంటిఫ్రిస్ అందమైన పెట్టెలో అమ్మబడు చున్నది. ఇట్టి అద్భుతమైన క్రిమి నాశన శక్తిగల గిబ్స్ టెంటిఫ్రిస్ పవిత్రమైనదు వదలుగించుటకు నెలకు ఒక అణా మాత్రమే ఖర్చగును!

Gibbs Dentifrice

D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

రాయల్ ఇండియన్ నేవీ

ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

		ప్రారంభజీతం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి(సిగ్నల్సు)		రు. 60	6-వ ఫారం	17½నుంచి 24 సం॥
రైటరు	...	రు. 60	,,	17½నుంచి 26 సం॥
సీమెన్	...	రు. 40	4-వ ఫారం	17½నుంచి 24 సం॥
బ్రోకర్లు	...	రు. 40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉనికి వగైరాలు ఉచితము.

పూర్వానుభవం అక్కర లేదు.

యితర వివరాలకు వ్రాసుకొనుడు:

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

బెంగుళూరు, కోయంబత్తూరు, తిన్నవెల్లి, వెల్లూరు,
బళ్లారి, కన్నూరు, తిరుచినాపల్లి, విశాఖపట్టణం.
బెజవాడ, కడప, మదురు, —

Edited. Printed & Published by S. Sambhu Prasad at the Andhra. Patrika Press, No, 7 Thambu Chetty Street, G.T. Madras.